
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మెదక్
20
శనివారం 12 ఆగస్టు 2017



దళిత, గిరిజన యువత
పరిశ్రమలను స్థాపించాలి

- ఔత్సాహికులకు రాయితీలు కల్పిస్తాం
- అధికారులు అవగాహన కల్పించాలి
- జిల్లా పరిశ్రమల కమిటీ సమావేశంలో కలెక్టర్ భారతిహోళికేరి

4



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి



ఇలాగైతే కస్టమ్

- కస్టమ్ మిల్లింగ్‌కు గడువు తేదీ ఆగస్టు 31
- ఇప్పటి వరకు పూర్తయింది 40 శాతమే
- గడువు పెంచాలని కోరుతున్న మిల్లర్లు
- ససేమిరా అంటున్న పౌరసరఫరాల కమిషనర్
- లక్ష్యం పూర్తి చేయకుంటే జరిమానా
- పర్యవేక్షిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు

జిల్లాలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం 1.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించింది. కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) విధానంలో సేకరించిన ధాన్యాన్ని జిల్లాలోని 27 పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు మిల్లింగ్‌కు అప్పగించారు. 1.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సీఎంఆర్ నిబంధనల మేరకు 11.2 లక్షల క్వింటాళ్ల బియ్యాన్ని తిరిగి ఇవ్వాలి. ఆగస్టు 31లోగా పూర్తి చేయాలని పౌరసరఫరాల శాఖ మిల్లర్లను ఆదేశించింది. కానీ ఇప్పటి వరకు కేవలం 40 శాతం మాత్రమే పూర్తయింది. ఇంకా 60 శాతం వడ్లు మర ఆడించాల్సి ఉంది. నిర్దేశిత గడువు లోగా మిల్లింగ్ పూర్తి చేయని పక్షంలో జరిమానా విధిస్తామని పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. అయితే మిల్లుల్లో భారీగా ధాన్యం పేరుకుపోయి ఉన్నందున అక్టోబర్ 15 వరకు సమయం ఇవ్వాలని మిల్లర్లు కోరుతున్నారు.

5



నర్సాపూర్ చెరువు వద్ద నిర్వహిస్తున్న అలుగు పనులు

సుందరీకరణ
మళ్లీ షురూ

20 లో

నర్సాపూర్ రాయరావు చెరువు పనులు ప్రారంభం

రూ.85 లక్షలు మంజూరు చేసిన మంత్రి హరీశ్ ● నెలాఖరుకు పూర్తవుతుందంటున్న అధికారులు

గజ్వేల్‌కూ డ్రగ్స్ !



- గజ్వేల్‌నూ ఆవహించిన భూతం ! ● పలువురు విద్యార్థులకు వ్యసనంగా మారిన వైనం !
- హైదరాబాద్ నుంచి తరలిస్తున్న ముఠాలు
- శివారు ప్రాంతాలు అడ్డాగా చేసుకుని డ్రగ్స్ సేవిస్తున్న యువకులు
- ఇప్పటికే పలువురిపై నిఘా పెట్టిన పోలీసులు

5



భూగర్భ జలాలు
అడుగంటుతున్నాయి

• వెంకటేశ్వర్‌రావు,
మెదక్ జిల్లా భూగర్భజల వనరుల అధికారి

మెదక్: మెదక్ జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని జిల్లా భూగర్భ జల వనరుల అధికారి వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

జిల్లాలో భూగర్భజలాలు పరిస్థితి ఏవిధంగా ఉంది ?

చాలా వేగంగా భూగర్భజల మట్టాలు పడిపోతున్నాయి. గతనెలతో పోలిస్తే 50 సెంటీమీటర్ల వరకు జలాలు భూగర్భంలోకి వెళ్లిపోయాయి. జిల్లాలో రైతులు ప్రధానంగా వరిపంట వేయడం ఇందుకు ఓ కారణం. ఈ పంటకు నీరు అధికమొత్తంలో పారించాలి. నీటి వినియోగం ఎక్కువైతే సాధారణంగా భూగర్భజలాలు తగ్గిపోతాయి. మెదక్ జిల్లాలో వ్యవసాయసాగు మూడొంతులు బోరుబావులపైనే ఆధారపడడం వల్లే ఈ దుస్థితి.

ఈ పరిస్థితుల్లో రైతులు ఏ పంటలు సాగు చేయాలి ?

వరికి ప్రత్యామ్నాయంగా చాలా పంటలు వేసుకోవచ్చు. ఆరుతడి పంటలకు నీటి వినియోగం చాలా తక్కువ అవసరముంటుంది. కాబట్టి కూరగాయల సాగుపై రైతులు దృష్టి కేంద్రీకరించాలి.

ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతర విద్యుత్‌ను అందిస్తోంది. దీంతో నీటి ఇబ్బందులు తగ్గవా ?

సమస్య అంతా ఇక్కడే ఉంది. రైతులు అనేక చోట్ల ఆటోమెటిక్ స్టాటర్లు వ్యవసాయబోరుబావుల వద్ద ఏర్పాటు చేసుకోవడంతో నిరంతరంగా బోరు నుంచి నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. తద్వారా నీటిమట్టాలు తగ్గిపోతున్నాయి. అవసరానికి మించి నీటిని వినియోగించడం వల్ల భూగర్భజలాలు తగ్గుతున్నాయి.

బోరుబావుల తవ్వకాలను నిషేధిస్తున్నారా ?

ఇప్పటికే సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో బోరుబావుల తవ్వకాలపై నిషేధం అమలులో ఉంది. వాల్టా చట్టం ప్రకారం తప్పనిసరి పరిస్థితుల్లో బోరు వేయడానికి భూగర్భజలాల శాఖ ద్వారా కూడా అనుమతి పొందాల్సి ఉంటుంది. మెదక్ జిల్లాలో కూడా బోరుబావులను నిషేదించాల్సిందిగా కలెక్టర్‌కు విన్నవించాం.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను మీ శాఖ ఆధ్వర్యంలో ఏవిధంగా వినియోగిస్తున్నారు ?

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో జిల్లా వ్యాప్తంగా ఉచితంగా దళిత, గిరిజన రైతులకు బోరుబావులు వేస్తున్నాం. అయితే దళిత గిరిజనులు ఈ పథకాన్ని ఎక్కువగా వినియోగించుకోవడం లేదు. అయినప్పటికీ ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది రైతులను చైతన్యం చేసి బోరు బావులు వేయిస్తున్నారు.

ఆదర్శం



సంగారెడ్డి మండలం పోతిరెడ్డి పల్లి చౌరస్తాలోని ఓ గార్డెన్‌లో యోగాలో శిక్షణ ఇస్తున్న యోగా గురువు శివరాంసింగ్ (కుడి నుంచి రెండో వ్యక్తి) (ఫైల్)

యోగా గురువు
సేవలో మెరుగు

- మిలటరీ, రెవెన్యూశాఖలో నిజాయితీగా విధుల నిర్వహణ
- జిల్లాలో యోగా ఉచిత శిక్షణ శిబిరాల ఏర్పాటు
- పతంజలి ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు
- మూడు వేల మందికి పైగా శిక్షణ
- ఆదర్శంగా నిలుస్తోన్న శివరాం సింగ్

ఆయన యోగా గురువు. ఉచితంగా యోగా విద్యను అందిస్తున్నారు. ఈయన ఇదొక్కటే కాదు.. సమాజానికి అవసరమయ్యే పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. రైతులను సేంద్రియ సాగు విషయంలో చైతన్యపరుస్తున్నారు. గ్రామస్థులంతా పరిసరాల పరిశుభ్రత పాటించేలా చేశారు. ఇక మద్యపానం, ధూమపానం వంటి వాటికి ఊరంతా దూరంగా ఉండేలా చేశారు. యోగా ట్రస్ట్‌కు తన నాలుగెకరాల పొలాన్ని దానంగా ఇచ్చాడు. ఇలాంటి ఉన్నత లక్షణాలు కలిగిన శివరాం సింగ్‌పై ప్రత్యేక కథనం.

సంగారెడ్డి రూరల్ : శివరాంసింగ్‌ది ఉమ్మడి జిల్లా పెద్దశంకరంపేట కొల్లపల్లి గ్రామం. పీయూసీ పూర్తి చేసిననంతరం 20 ఏళ్ల ప్రాయంలో 1969లో ఆర్మీలో చేరారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జవాన్‌గా చేరి దేశానికి సేవలు చేశారు. మిలటరీలో 1973 వరకు విధులు నిర్వహించారు. తిరిగి సొంత గ్రామానికి చేరుకున్నారు. 1974లో ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. 1977 వరకు నర్సాపూర్, జోగిపేట, నారాయణ్‌ఖేడ్ ప్రాంతాల్లో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా, 1996లో డిప్యూటీ తహసీల్దార్‌గా సేవలందించారు. 1981లో కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. సమర్థంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారు. 2006లో పదవీవిరమణ పొందారు.

హరిద్వార్‌లో ప్రత్యేక శిక్షణ

ఉద్యోగం చేసే సమయంలోనే 2005లో హరిద్వార్‌లో యోగా గురువు రాందేవ్‌బాబా వద్ద యోగాసనాల్లో 11 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ పొందారు. శివరాంసింగ్‌లో యోగాపై ఉన్న ఆసక్తి, పట్టుదలను చూసిన రాందేవ్‌బాబా ఉమ్మడి మెదక్ జిల్లాలో పతంజలి యోగా పీఠ్ ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అప్పటి నుంచి తన నివాసంలోనే ఉదయం 6 నుంచి 8 వరకు, సాయంత్రం 5 నుంచి 7 వరకు ఉచిత యోగా శిక్షణ అందించారు. పదవీ విరమణ పొందిన తర్వాత పూర్తి స్థాయి సమయాన్ని కేటాయించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పర్యటించి ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా యోగా విద్యాను అందిస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు 2600 మందికి పైగా శిక్షణ నందించారు. వీరిలో యోగాపై ఆసక్తి గలవారిని ఎంపిక చేసి యోగా ప్రశిక్షక్‌లుగా తీర్చిదిద్దారు. శివరాంసింగ్ సేవలను గుర్తించిన యోగా గురువు రాందేవ్‌బాబా 2015లో పతంజలి యోగా పీఠానికి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

ట్రస్ట్‌కు 4 ఎకరాల స్థలం

శివరాం సింగ్ తన స్వంత గ్రామం కొల్లపల్లిలో నాలుగెకరాల భూమిని పతంజలి యోగా ట్రస్ట్‌కు ఉచితంగా అందజేశారు. తన గ్రామంలో యోగా తరగతులు నిర్వహిస్తూనే మద్యపానం, ధూమపానం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగించి ప్రజలను చైతన్యం చేస్తున్నారు. శివరాం సింగ్ మద్యం తాగడం వల్ల మనిషికి ఎంత నష్టం కలిగిస్తుందనే విషయాలను నిత్యం వివరిస్తుండడంతో ఇప్పటికీ ఈ గ్రామంలో మద్యాన్ని తాగడం కానీ విక్రయించడం కానీ చేయరని గ్రామస్థులు తెలిపారు. అదేవిధంగా పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ అందరినీ చైతన్య పరిచారు. ఊరిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు.

సేంద్రియ ఎరువులపై అవగాహన

పంటలకు సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తే కలిగే లాభాలపై రైతులకు అవగాహహన కల్పించారు. శివరాం సింగ్. సహజసిద్ధమైన సేంద్రియ ఎరువులను వినియోగిస్తేనే పంటలకు బలం చేకూరి పౌష్టికాహారం లభిస్తుందని రైతులను చైతన్యపరిచారు. ప్రస్తుతం మార్కెట్‌లో లభించే నిత్యావసర వస్తువులు అన్ని రసాయనాలతో తయారు చేసిన విదేశీ సరుకులే కావడం వల్ల మానవులు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఈయన అభిప్రాయం. సహజసిద్ధమైన వనమూలికలతో చేసిన వస్తువులను వినియోగిస్తే దుష్ప్రభావాలు ఉండవటున్నారు శివరాం సింగ్.

యోగాతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం



యోగాసనాలు చేస్తూ గో పంచికం సేవిస్తే దీర్ఘకాలిక వ్యాధులు దూరం అవుతాయి. వీటిని ఆచరిస్తే క్యాన్సర్ వ్యాధి బారి నుంచి తప్పించుకోవొచ్చు. కొందరికి ఇలాంటి చికిత్సలు అందించి వ్యాధిని నయం చేశాం. యోగాసనాలతో కేవలం ఆరోగ్యమే కాదు ఓర్పు, సహనం, నిగ్రహ శక్తి పెరిగి కోపం దూరమై చెడు వ్యసనాలను వదిలేస్తారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉచిత యోగా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నా. ఆరోగ్యవంతమైన జీవితానికి రోజు గంట సమయాన్ని కేటాయించి యోగా చేస్తే చాలు.

- శివరాంసింగ్, యోగా గురువు

కాలపరిమితి ముగిసిన జీవోలను సవరించాలి

• రాజయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

ఉద్యోగపర్వం



సంగారెడ్డి రూరల్ : కాలపరిమితి ముగిసిన 52 రకాల జీవోలను సవరించాలి. తెలంగాణ రాష్ట్రం వస్తే తమ బతుకులు బాగుపడతాయని భావించిన కార్మికుల బతుకుల్లో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. కొత్త పరిశ్రమలు వచ్చి నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని భావించాం. కానీ ఉన్న పరిశ్రమలను కాపాడకపోవడంతో వేలాది మంది కార్మికులు రోడ్డున పడుతున్నారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించకుండా శ్రమదోపిడికి పాల్పడుతున్న పరిశ్రమ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి. కనీస వేతనాల జీఓలను సవరించడం వల్ల ప్రభుత్వంపై ఎలాంటి భారం పడదు. అయినా ఎందుకు సవరించడం లేదో అర్థంకావడం లేదు. పరిశ్రమ యాజమాన్యాల ద్వారా ముడుతున్న ముడుపులకు తలొగ్గి యాజమాన్యాలకు తొత్తులుగా మారి కాలపరిమితి ముగిసి ఆరు సంవత్సరాలు పూర్తయినా జీఓలను సవరించడం లేదు. కార్మికుల పక్షాన సీఐటీయూ పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉంది.

శివుడిని దర్శిస్తే అందరు దేవుళ్లను దర్శించుకున్నట్లే !

• వీరభద్రయ్య, వర్గల్ స్వయంభూ శంభులింగేశ్వరాలయ అర్చకుడు

భక్తి

వర్గల్ : శివాలయాన్ని దర్శించినట్లయితే అందరి దేవుళ్లని దర్శించుకున్నట్లే . శివాలయంలో ఉండే శివలింగానికి 5 ముఖాలు ఉంటాయి. అందులో నాలుగు ముఖాలు నాలుగు దిక్కులను చూస్తుంటే ఐదో ముఖం మాత్రం ఊర్ధ్వముఖమైన ఆకాశం వైపు చూస్తుంది. శివాలయంలో ఏ దిక్కువైపునైనా కూర్చొని పూజ చేయవచ్చు. పశ్చిమాభి ముఖమైన శివాలయం అత్యంత మహిమ కలిగినది. కోరిన కోరికలను తీర్చేది పశ్చిమాభి ముఖమైన శివాలయం. శివలింగానికి ఎదురుగా ఉన్న ద్వారం పశ్చిమం వైపు ఉన్న, శివలింగం పశ్చిమం వైపు చూస్తున్న దానిని సద్యోజాతజాత శివలింగం అంటారు. అలాంటి శివలింగాన్ని దర్శించుకున్నట్లయితే ఓం సద్యోజాతజాత ముఖాయ నమః అని అనాలి. ఆలయంలో శివలింగం తూర్పు ముఖం ఉంటే దాన్ని తత్పురుష ముఖం అని అంటారు. దక్షిణం వైపు చూసే శివలింగాన్ని దక్షిణమూర్తి స్వరూపంగా చూడమన్నారు. ఆ ముఖాన్ని ఆఘోర ముఖం అంటారు. ఉత్తర వైపు చూసే శివలింగాన్ని వాసుదేవ ముఖం అంటారు. ఇక చివరి ముఖం శివలింగం ఆకాశంవైపు చూడటం. దీన్ని ఈశాన ముఖం అనికూడ అంటారు. శివలింగానికి ఉన్న నాలుగు వైపుల నాలుగు ముఖాలను దర్శించుకున్న తర్వాతే ఈశాన ముఖ దర్శనం చేసుకోవాలి.



ఫోర్జరీ రాయుళ్లపై కేసు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

మెదక్ రూరల్: సంతకాలు ఫోర్జరీ చేసి తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం తయారు చేసిన వీఆర్‌వో, వీఆర్‌ఏ తోపాటు మరో వ్యక్తిపై కేసు నమోదైంది. శుక్రవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'బతికుండగానే మరణ ధ్రువీకరణం' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇందులో కీలకంగా వ్యవహరించిన వీఆర్‌వో నాగరాజు, వీఆర్‌ఏ రవి, పర్స గోపాల్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ లింబాద్రి తెలిపారు. మండలంలోని గుట్టకిందిపల్లికి చెందిన సిద్ధయ్యకు చెందిన రెండెకరాల భూమి కాజేసేందుకు అతన బావమరిది పర్స గోపాల్, వీఆర్‌వో, వీఆర్‌ఏల సహకారంతో కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించిన విషయం తెలిసిందే. పత్రికల్లో వచ్చిన కథనాలతో పాటు బాధితుడి ఫిర్యాదు మేరకు ఆ ముగ్గురిపైన సంతకాలు ఫోర్జరీ కేసు నమోదు చేసిన ఎస్‌ఐ తెలిపారు. వీరితో పాటు ఇందులో ఇతరుల పాత్రపై కూడా విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో గేదెలు మృతి



మృతి చెందిన పాడిగేదెలు

నిజాంపేట: విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన నిజాంపేట మండలం కల్వకుంట గ్రామ శివారులో శుక్రవారం ఉదయం జరిగింది. రజక్‌పల్లి గ్రామానికి చెందిన మంగమ్మ, బాబాగౌడ్‌కు చెందిన పాడి గేదెలు మేతకు వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఎర్తుకు నీరు నిండి ఉండడంతో కరెంటు ప్రవహించి రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే గేదెలు మృతి చెందాయని బాధితులు విలపించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వహించారని బాధితులు ఆరోపించారు.

బాలిక అదృశ్యం



సాయమ్మ(ఫైల్)

కౌడిపల్లి: బాలిక అదృశ్యమైన సంఘటన వెంకట్రావ్‌పేట్‌లో చోటు చేసుకుంది. శుక్రవారం ఎస్‌ఐ శ్రీనివాస్ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మండలంలోని వెంకట్రావ్‌పేట్‌కు చెందిన బాలిక వడ్డె సాయమ్మ కూలీ పని కోసం గత నెల 31న నర్సాపూర్‌కు వెళ్లింది. తిరిగి రాలేదు. తల్లి గంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఆచూకీ లభిస్తే సెల్ 9490617055కు సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ శ్రీనివాస్ కోరారు.

రోడ్డు ప్రమాదంలో

• పరిస్థితి విషమం, గాంధీ ఆసుపత్రికి తరలింపు

యువకుడికి తీవ్ర గాయాలు

వర్గల్: వర్గల్ మండలం గౌరారం పాములపర్తి గ్రామాల మధ్య రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నీరుడి బాలయ్య (28) అనే యువకుడికి తీవ్రగాయాలైనాయి. ఈ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నెంటూర్ గ్రామానికి చెందిన నీరుడి బాలయ్య శుక్రవారం ఉదయం మర్కూక్ మండలం యూసుఫ్‌ఖాన్‌పల్లి గ్రామంలో ఉంటున్న బందువుల ఇంటివద్ద జరిగిన శుభకార్యానికి బైక్‌పై వెళ్లడం జరిగింది. శుభకార్యం పూర్తి కాగానే బైక్‌పై తిరుగు ప్రయాణం కాగా గౌరారం పాములపర్తి శివారు మధ్యలో రాగానే బైక్ అదుపు తప్పి విద్యుత్ స్థంభానికి డీ కొట్టడం జరిగింది. దీంతో బాలయ్య తలకు బలమైన గాయం కావడంతో తీవ్రంగా రక్తస్రావం జరిగింది. అక్కడక్కడ తీవ్రంగా గాయాలు కావడంతో 108 సహాయంతో చికిత్స కోసం గజ్వేల్

బ్యాతోల్‌లో భారీగా గంజాయి సాగు

• జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు
• 100 గంజాయి మొక్కల ధ్వంసం
• ఏపుగా పెరిగిన 18 మొక్కలు స్వాధీనం
• వాటి విలువ సుమారు రూ. లక్ష





ఎక్సైజ్ అధికారుల అదుపులో నిందితుడు, స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కలు

మెదక్ రూరల్: టమాటా పంటలో గంజాయి మొక్కలను పెంచుతున్న విషయాన్ని జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు గుర్తించి ధ్వంసం చేశారు. సుమారు 100 మొక్కలు ధ్వంసం చేయగా, ఏపుగా పెరిగిని 18మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. గంజాయి మొక్కలను సాగుచేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ ఎస్‌ఐ లక్ష్మణ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. హవేళీఘణపూర్ మండలం బ్యాతోల్ గ్రామ శివారులో బారీ ఎత్తున గంజాయి సాగు జరుగుతున్న సమాచారం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డికి సమాచారం వచ్చింది. వెంటనే గ్రామంలో దాడులు నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు సిద్దయ్యకు చెందిన టమాటా పంటలో పెద్దఎత్తున గంజాయి మొక్కలు లభించాయి. అందులో 100 మొక్కల వరకు ఇటీవలే సాగు చేయగా 18 మొక్కలు రెండున్నర ఫీట్ల వరకు పెరిగాయి. చిన్నమొక్కలను ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు ఏపుగా పెరిగిన గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ. లక్ష వరకు ఉంటుందని తెలి పారు. మొక్కలు సాగు చేస్తున్న వ్యక్తి మార్కెట్‌లో విక్రయించేందుకే సాగు చేస్తున్నాడని వివరించారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్న ఎస్‌ఐ లక్ష్మణ్ పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో ఈ ప్రాంతంలో పెద్దఎత్తున గంజాయి సాగు చేయడం తమకు చిక్కడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎక్క డైనా గంజాయి సాగు జరుగుతే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు.

దాడుల్లో ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్ దాసు, సుభాని, కానిస్టేబుళ్ల శ్రీనివాస్, నవీన్, సరోజ, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు బోల్తా: 9 మందికి తీవ్ర గాయాలు











బోల్తా పడ్డ ఆర్టీసీ బస్సు, గాయపడిన ప్రయాణికులు

నిద్రమత్తులో బస్సు నడిపిన డ్రైవర్

చేగుంట: నిద్రమత్తులో ఆర్టీసీ బస్సును నడపగా అదుపుతప్పి బోల్తా పడ్డ ఘటనలో తొమ్మిది మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన చేగుంట గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ సత్యనారాయణ కథనం మేరకు.. హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న సూపర్ లగ్జరీ ఎక్స్‌ప్రెస్ చేగుంట గ్రామ శివారులోని బైపాస్‌రోడ్డు వద్ద డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా అదుపుతప్పి బోల్తా పడింది. ఆర్టీసీ డ్రైవర్ నిద్రమత్తులో వాహనాన్ని నడపడం వల్లే ప్రమాదం జరిగింది. నిజామాబాద్, బోధన్ ప్రాంతాలకు చెందిన బాల్‌రాజు, శ్రీహరి, ఫర్జాన, హక్కిం బేగం, శ్రీను, శ్రీవాణి, జప్పురాం, ప్రభాకర్ తోపాటు పలువురు గాయపడ్డారు. వీరిని హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు.

6 టన్నుల నల్లబెల్లం పట్టివేత

• లారీ స్వాధీనం
• మెదక్ డివిజన్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ గాయత్రి



విలేకరులతో మాట్లాడుతున్న గాయత్రి

జహీరాబాద్: అక్రమంగా గుడుంబా తయారీ కోసం వినియోగించే నల్లబెల్లం లారీలో తరలిస్తున్నారనే సమాచారంతో మూడు బృందాలుగా ఏర్పడి ముమ్మర తనిఖీలు చేసి 6వేల కిలోల నల్లబెల్లం పట్టుకున్నట్లు మెదక్ డివిజన్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ గాయత్రి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన దాడిలో జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామ శివారులో బెల్లాన్ని తరలిస్తున్న లారీతో పాటు డ్రైవర్ స్వామి, గుమాస్తా విజయ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. కర్ణాటకలోని కుంచారం నుంచి కామారెడ్డి జిల్లా బిక్‌నూర్ ప్రాంతానికి అక్రమంగా నల్లబెల్లంను తరలిస్తున్నారనే సమాచారం అందడంతో తనిఖీలు చేపట్టగా ఈ మేరకు 6వేల కిలోల (6టన్నులు) నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా తొరమామిడికి చెందిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తిని బెల్లం అమ్మకందారుడిగా గుర్తించామని, అతని వద్ద కొనుగో లు ఒప్పందం చేసుకుని బిక్‌నూర్‌కు చెందిన సామల భరత్‌కుమార్ పెద్ద ఎత్తున ఏపీ16 డబ్ల్యూ 0844 నంబర్ గల లారీలో బెల్లంను తరలిస్తున్న సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నామన్నారు. పట్టుబడ్డ బెల్లం విలువ రూ.3లక్షల మేర ఉంటుందన్నారు. గు డుంబా తయారీకి వినియోగించే నల్లబెల్లం అక్రమ రవాణ చే స్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తా వ ు ని హెచ్చరించారు.

హత్యాయత్నం కేసులో ఐదేళ్ల జైలు

సంగారెడ్డి టౌన్: హత్యాయత్నం కేసులో నేరం రుజువు కావడంతో ఓ వ్యక్తికి ఐదేళ్ల జైలు శిక్షను విధిస్తూ అడిషనల్ సెషన్స్ సీనియర్ సివిల్ జడ్జి శ్యాంశ్రీ శుక్రవారం తీర్పునిచ్చినట్లు పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. సంగారెడ్డిలోని శుక్రవారం మార్కెట్‌లో ఉంటున్న అబ్దుల్లాపై అదే ప్రాంతానికి చెందిన ఎండీ అహ్మద్ అనే వ్యక్తి 2014లో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడగా అప్పట్లో సీఐ శివశంకర్ నాయక్ కేసు నమోదు చేసి నిందితుడిని హాజరు పర్చినట్లు వివరించారు. ఈ కేసుకు సంబంధించి సాక్షులను విచారించిన సీనియర్ సివిల్ జడ్జి శ్యాంశ్రీ నిందితుడికి ఐదేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.2000 జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారని పేర్కొన్నారు. ఈ కేసును పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ రెడ్డి వాదించారని పట్టణ సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.

దళితులపై దాడులు పెరిగాయి

- గో సంరక్షణ పేరిట సంఘ్ పరివార్ అమానుషం చేస్తోంది
- రాష్ట్రంలోనూ దళితులకిచ్చిన హామీలు నెరవేరడం లేదు
- సీపీఐ మాజీ ఫ్లోర్ లీడర్, డీహెచ్‌పీఎస్ జాతీయ కన్వీనర్ గుండా మల్లేశ్


సమావేశంలో మాట్లాడుతున్న గుండా మల్లేశ్

నర్సాపూర్: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు మరింత పెరిగాయని సీపీఐ మాజీ ఫ్లోర్ లీడర్, దళిత హక్కుల పోరాట సమితి జాతీయ కన్వీనర్ గుండా మల్లేశ్ ఆరోపించారు. శుక్రవారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో దళితులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత పాలకుల మాదిరిగానే ప్రస్తుతం కేంద్రలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, టీఆర్ఎస్ పాలనలోనూ దళితులకు ఏమాత్రం న్యాయం జరగడం లేదన్నారు. మోదీ పాలనలో ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ ఆధ్వర్యంలో గో సంరక్షణ పేరిట దాడులు చేస్తున్నా పట్టించుకునేవారు లేరన్నారు. రాష్ట్రంలో కూడా టీఆర్ఎస్ పాలనలో దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా, వారిపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మల్లేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీలో దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, భూమి లేనివారికి మూడు ఎకరాల భూమి నిస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఎందుకు అమలు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ కుమారుడు, మంత్రి కేటీఆర్ సొంత నియోజకవర్గంలో దళితులపై దాడులు జరిగినా పాలకులు స్పందించకపోగా తూతూమంత్రంగా ఎస్ఐపై చర్యలు తీసుకోవడం విచారకరమన్నారు. ఘటనలో మరణించిన కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అమానుషానికి ప్రధాన కారణమైన ఎస్పీపై చర్యలు తీసుకొని బాధితులందరికీ న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, సీపీఐ రాష్ట్ర నాయకులు ఆదిరెడ్డి, ఖాలేక్, గిరిరాజు, జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, నాయకులు గణేష్, రమేశ్, నందం తదితరులు పాల్గొన్నారు.

దళిత, గిరిజన యువత

పరిశ్రమలను స్థాపించాలి

- అధికారులు ఆ దిశగా అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి
- కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల కమిటీ సమావేశం

మెదక్: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పరిశ్రమలను స్థాపించే దళిత, గిరిజన యువ ఔత్సాహికులకు రాయితీలు అందజేస్తోన్న దృష్ట్యా యువతీ యువకులు ముందుకొచ్చి పరిశ్రమలను స్థాపించాలని జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా పరిశ్రమల కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. టీప్రైడ్ ద్వారా పరిశ్రమల అనుమతులు పొందినవారు సంబంధిత రంగాల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. చిన్నతరహా పరిశ్రమలను స్థాపించేలా దళిత యువకులకు అవగాహన కల్పించి, దరఖాస్తులు చేసుకునేలా పరిశ్రమల శాఖాధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆ దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన అనుమతులివ్వాలని అధికారులను ఆదేశించారు. ఏయే శాఖల్లో అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయో నిర్ణీత గడువులోగా మంజూరుకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అవగాహన కార్యక్రమాలతో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ఉత్తమ పరిశ్రమగా ఎంపికైన ఎంఎల్ఆర్ మోటార్స్ ప్రతినిధిని జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశానికి జిల్లా పరిశ్రమల మేనేజర్ రత్నాకర్, డీఆర్డీవో సీతారామారావు, డీపీవో హనూక్, డీఆర్వో రామానుజాచారి, ఏడీడీఎల్‌సీ తిరుపతయ్య, డీఎస్‌సీడీవో వసంత హాజరయ్యారు.


సమావేశానికి హాజరైన జిల్లా పరిశ్రమల కమిటీ సభ్యులు

జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సేవలు భేష్

- కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ సుజాతారావు
- ఎంసీహెచ్, డీఈఐసీ కేంద్రాలను సందర్శించిన కేంద్ర బృందం
- మల్లేపల్లిలోని సబ్ సెంటర్ పరిశీలన
- కేసీఆర్ కిట్ ఎలా ఉందని ఆరా
- వైద్య సేవలపై గర్భిణులు, బాలింతలతో ముచ్చట




సంగారెడ్డిలోని ఎంసీహెచ్‌లో గర్భిణి, బాలింతతో మాట్లాడుతున్న సుజాతారావు, కొండాపూర్‌లో వైద్యసేవలపై సుజాతారావుకు వివరిస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్

సంగారెడ్డి అర్బన్: పట్టణంలోని జిల్లా కేంద్ర ఆస్పత్రిలో వైద్యసేవలు భేష్ అంటూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, కేంద్ర బృందం సభ్యురాలు సుజాతారావు కితాబిచ్చారు. ఆస్పత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆమె శుక్రవారం సందర్శించారు. ఎంసీహెచ్ భవనంలో ప్రసూతి వార్డు, ఎల్డీఆర్, ఎస్ఎన్‌సీయూ వార్డుల్లో కలియదిరిగి రోగులతో మాట్లాడారు. జిల్లా ఆస్పత్రిలో గర్భిణులకు, బాలింతలకు అందుతున్న వైద్యసేవలను అక్కడి సూపరింటెండెంట్ రాజుగౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఈఐసీ కేంద్రాన్ని పరిశీలించి, రోజుకు ఎంత మంది పిల్లలు వస్తారు, వారికి ఏవిధమైన వైద్యసేవలు అందుతున్నాయో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అధునాతన ఎంసీహెచ్ నూతన భవనం నిర్మాణం, అక్కడ జరుగుతున్న ప్రసవాలు, కేసీఆర్ కిట్ పథకంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న వైద్యుడు రహీం, ఇతర వైద్యులను సుజాతారావు అభినందించారు. అలాగే జిల్లా కేంద్ర ఆస్పత్రి సేవలను కొనియాడిన ఆమె సూపరింటెండెంట్ రాజుగౌడ్‌ను అభినందించారు. అంతకుముందు పెద్దాపూర్‌లోని మాతృ పునర్వికాస కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ జితేష్‌పటేల్, డీఎంహెచ్‌వో మోజీరాంరాథోడ్, ఎంసీహెచ్‌వో ప్రత్యేక అధికారి డాక్టర్ గాయత్రీదేవీ, ఆర్‌బీఎస్‌కే కోఆర్డినేటర్ శశాంక్‌దేశ్‌పాండే, పీవోడీటీ హిరణ్మయి, ఎన్‌హెచ్‌ఎం డీపీవో జగన్నాథరెడ్డి, ఆర్ఎంవో సంగారెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లోనే ప్రసవాలు జరగాలి

కొండాపూర్: జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల సాధారణ ప్రసవాలు ఏలా జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ సుజాతారావు ఆరా తీశారు. శుక్రవారం ఢిల్లీ నుంచి ఆమె నేరుగా మల్లేపల్లికి వచ్చి సబ్ సెంటర్‌ను పరిశీలించారు. గ్రామ స్థాయి నుంచి ఎవరూ ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రసవాలకు పోకుండా పీహెచ్‌సీలోనే ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. అక్కడి నుంచి కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చేరుకుని గర్భిణులు, బాలింతలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆపరేషన్ థియేటర్, మెడికల్ ల్యాబ్, ఏఎంసీని, వార్డులను పరిశీలించారు. డాక్టర్ రేష్మాఅంజూమ్, సిబ్బంది అందిస్తున్న వైద్యసేవలపై రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. గర్భిణుల సంఖ్య పెరగడంతో వారంలో రెండు రోజులు సాధారణ ప్రసవాలు, మరో రెండు రోజులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రేష్మాఅంజూమ్ వివరించారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ ఎలా ఉందని ఆస్పత్రికి వచ్చిన బాలింతలను సుజాతారావు అడిగి తెలుసుకున్నారు. ఈ కిట్ వల్ల ఉపయోగాలు ఉన్నాయా? లేవా? అని బాలింతల నుంచి సమాధానం రాబట్టారు. గత ఏప్రిల్ నుంచి ఆగస్టు 11వ తేదీ వరకు 107 సాధారణ ప్రసవాలు, 62 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్లు వైద్యులు తెలుపడంతో ఆమె పీహెచ్‌సీ వైద్యులను, సిబ్బందిని శెభాష్ అంటూ పొగిడారు. రోగుల నమోదు ప్రక్రియకు సంబంధించి ఏఎన్ఎంలకు ఇచ్చిన ట్యాబ్‌లను పరిశీలించి ప్రక్రియ బాగుందని, ఇలానే కొనసాగించాలని సూచించారు. ఇదిలా ఉండగా.. కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించడానికి వస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ సుజాతారావు డీఎంహెచ్‌వోకు సమాచారమివ్వడంతో జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్‌కన్నన్ కొండాపూర్ పీహెచ్‌సీలో గంటనర్నపాటు సుజాతరావు కోసం వేచిచూశారు. ఆమె రాగానే జిల్లాలో వైద్యసేవలు, పీహెచ్‌సీల్లో ప్రసవాలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల గురించి కలెక్టర్ వివరించారు. వారి వెంట ట్రైనీ కలెక్టర్ విక్రమ్, జిల్లా వైద్య అధికారులు గాయత్రిదేవీ, శశాంక్ ఉన్నారు.

జహీరాబాద్ ఆస్పత్రిలో సేవలపై ఆరా

జహీరాబాద్: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని శుక్రవారం కేంద్ర బృందం సందర్శించింది. అక్కడి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఇటీవల ప్రారంభమైన ఐసీయూ, ప్రసూతి గదులను పరిశీలించారు. అలాగే కేసీఆర్ కిట్ల పంపిణీ, ప్రసూతి కేసుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ బృందం వెంట జిల్లా కేసీఆర్ కిట్ ఇన్‌చార్జి గాయత్రీదేవి, ఆసుపత్రి వైద్యులు ఉన్నారు.

న్యాయపాలనలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి

మెదక్: న్యాయపాలనలో శిక్షణ పొందేందుకు జిల్లాకు చెందిన బీసీ లా గ్రాడ్యుయేట్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 విద్యాసంవత్సరంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్‌లో శిక్షణ పొందేందుకు ఏ ఫ్యాకల్టీలో అయినా కేంద్ర విశ్వవిద్యాలయం గ్రాంట్స్ కమిషన్ గుర్తించిన విద్యాసంస్థల నుంచి లా కోర్సులో డిగ్రీ పొంది ఉండాలని సూచించారు. 2017, జూలై నాటికి 23 సంవత్సరాల వయస్సు నిండి 35 ఏళ్ల లోపువారు అర్హులన్నారు. అభ్యర్థి సంరక్షకుడి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూ.లక్ష 50వేలు, పట్టణ ప్రాంతం వారికి రూ.2 లక్షలకు మించరాదని వివరించారు. అభ్యర్థి గతంలో ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ఉండరాదని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు మూడు సంవత్సరాలు న్యాయపాలనలో శిక్షణ పొందాల్సి ఉంటుందని, ఆ సమయంలో ఆర్థికసాయం కల్పిస్తామన్నారు. శిక్షణా కాలంలో నెలకు రూ.1000 స్టైఫండ్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అడ్వకేట్‌గా ఎన్‌రోల్‌మెంట్‌కు రూ.585 రుసుము, పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలుకు రూ.6 వేలు వెచ్చించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణకు 8మంది అభ్యర్థులను ఎంపిక చేసి, శిక్షణ కోసం జిల్లా న్యాయస్థానంలోని ప్రభుత్వ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ ప్రాసిక్యూటర్లకు అనుబంధం చేస్తారన్నారు. అభ్యర్థులు దరఖాస్తులను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో 16వ తేదీ నుంచి పొందవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ జిరాక్స్, స్థానిక, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, లా డిగ్రీ ఒరిజినల్, కన్సాలిడేట్ ధ్రువీకరణ పత్రాలను 21వ తేదీ లోగా జిల్లా బీసీ కార్యాలయంలో అందజేయాలని ఆమె తెలిపారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలివ్వాలి : డీటీడబ్ల్యూవో

అల్లాదుర్గం: పుట్టినబిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగిస్తే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని, ఆ పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని డీటీడబ్ల్యూవో జ్యోతిపద్మ సూచించారు. శుక్రవారం అల్లాదుర్గంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ కృషితో మాతాశిశు మరణాల సంఖ్య తగ్గిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారంతో సత్ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. పుట్టినబిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలనే ఇవ్వాలన్నారు. బిడ్డకు పాలిచ్చే సమయంలో పరిశుభ్రతను పాటించాలని, ప్రతిరోజు 8 నుంచి 10 మార్లు బిడ్డకు పాలిచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీనుద్దీన్, ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీవో రత్నమాల, అల్లాదుర్గం, టెక్మాల్, రేగోడ్, పెద్దంకరంపేట మండలాలకు చెందిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి

- బహిరంగ మలవిసర్జనను నివారిద్దాం
- వెంకట్‌రావుపేటలో స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్ ర్యాలీ

అల్లాదుర్గం: మహిళల ఆత్మగౌరం దెబ్బతినకుండా ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని అల్లాదుర్గం మండలం వెంకట్‌రావుపేట గ్రామ సర్పంచ్ శ్రీశైలం, ఎంపీటీసీ సభ్యుడు వీరేందర్ అన్నారు. శుక్రవారం ఆ గ్రామంలో స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్ ర్యాలీని నిర్వహించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతతో ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.12 వేల ప్రోత్సాహకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసేకోవాలన్నారు. ఇంటింటికీ మరుగుదొడ్డిని నిర్మించుకుని ఓడీఎఫ్ గ్రామంగా గుర్తింపు పొందేలా ప్రజలు సహకరించాలని వారు కోరారు. అనంతరం లబ్ధిదారులకు ప్రోత్సాహక చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేష్‌కుమార్, వీఆర్వో వెంకటేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రాములు పాల్గొన్నారు.


మరుగుదొడ్లను నిర్మించుకున్న లబ్దిదారులకు ప్రోత్సాహక చెక్కులను అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

దళితులపై దాడులు పెరిగాయి

- గో సంరక్షణ పేరిట సంఘ్ పరివార్ అమానుషం చేస్తోంది
- రాష్ట్రంలోనూ దళితులకిచ్చిన హామీలు నెరవేరడం లేదు
- సీపీఐ మాజీ ఫ్లోర్ లీడర్, డీహెచ్‌పీఎస్ జాతీయ కన్వీనర్ గుండా మల్లేశ్



సమావేశంలో మాట్లాడుతున్న గుండా మల్లేశ్

నర్సాపూర్: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడులు మరింత పెరిగాయని సీపీఐ మాజీ ఫ్లోర్ లీడర్, దళిత హక్కుల పోరాట సమితి జాతీయ కన్వీనర్ గుండా మల్లేశ్ ఆరోపించారు. శుక్రవారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో దళితులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గత పాలకుల మాదిరిగానే ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, టీఆర్ఎస్ పాలనలోనూ దళితులకు ఏమాత్రం న్యాయం జరగడం లేదన్నారు. మోదీ పాలనలో ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ ఆధ్వర్యంలో గో సంరక్షణ పేరిట దాడులు చేస్తున్నా పట్టించుకునేవారు లేరన్నారు. రాష్ట్రంలో కూడా టీఆర్ఎస్ పాలనలో దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా, వారిపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మల్లేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీలో దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, భూమి లేనివారికి మూడు ఎకరాల భూమి నిస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఎందుకు అమలు కావడం లేదని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ కుమారుడు, మంత్రి కేటీఆర్ సొంత నియోజకవర్గంలో దళితులపై దాడులు జరిగినా పాలకులు స్పందించకపోగా తూతూమంత్రంగా ఎస్ఐపై చర్యలు తీసుకోవడం విచారకరమన్నారు. ఘటనలో మరణించిన కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అమానుషానికి ప్రధాన కారణమైన ఎస్పీపై చర్యలు తీసుకొని బాధితులందరికీ న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్, సీపీఐ రాష్ట్ర నాయకులు ఆదిరెడ్డి, ఖాలేక్, గిరిరాజు, జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, నాయకులు గణేష్, రమేశ్, నందం తదితరులు పాల్గొన్నారు.

దళిత, గిరిజన యువత

పరిశ్రమలను స్థాపించాలి

- అధికారులు ఆ దిశగా అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి
- కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల కమిటీ సమావేశం

మెదక్: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పరిశ్రమలను స్థాపించే దళిత, గిరిజన యువ ఔత్సాహికులకు రాయితీలు అందజేస్తోన్న దృష్ట్యా యువతీ యువకులు ముందుకొచ్చి పరిశ్రమలను స్థాపించాలని జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా పరిశ్రమల కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. టీప్రైడ్ ద్వారా పరిశ్రమల అనుమతులు పొందినవారు సంబంధిత రంగాల్లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. చిన్నతరహా పరిశ్రమలను స్థాపించేలా దళిత యువకులకు అవగాహన కల్పించి, దరఖాస్తులు చేసుకునేలా పరిశ్రమల శాఖాధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆ దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన అనుమతులివ్వాలని అధికారులను ఆదేశించారు. ఏయే శాఖల్లో అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయో నిర్ణీత గడువులోగా మంజూరుకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అవగాహన కార్యక్రమాలతో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ఉత్తమ పరిశ్రమగా ఎంపికైన ఎంఎల్ఆర్ మోటార్స్ ప్రతినిధిని జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశానికి జిల్లా పరిశ్రమల మేనేజర్ రత్నాకర్, డీఆర్డీవో సీతారామారావు, డీపీవో హనూక్, డీఆర్వో రామానుజాచారి, ఏడీడీఎల్‌సీ తిరుపతయ్య, డీఎస్‌సీడీవో వసంత హాజరయ్యారు.



సమావేశానికి హాజరైన జిల్లా పరిశ్రమల కమిటీ సభ్యులు

జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సేవలు భేష్

- కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ సుజాతారావు
- ఎంసీహెచ్, డీఈఐసీ కేంద్రాలను సందర్శించిన కేంద్ర బృందం
- మల్లేపల్లిలోని సబ్ సెంటర్ పరిశీలన
- కేసీఆర్ కిట్ ఎలా ఉందని ఆరా
- వైద్య సేవలపై గర్భిణులు, బాలింతలతో ముచ్చట







సంగారెడ్డిలోని ఎంసీహెచ్‌లో గర్భిణి, బాలింతతో మాట్లాడుతున్న సుజాతారావు, కొండాపూర్‌లో వైద్యసేవలపై సుజాతారావుకు వివరిస్తున్న కలెక్టర్ మాణిక్కరాజ్

సంగారెడ్డి అర్బన్: పట్టణంలోని జిల్లా కేంద్ర ఆస్పత్రిలో వైద్యసేవలు భేష్ అంటూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, కేంద్ర బృందం సభ్యురాలు సుజాతారావు కితాబిచ్చారు. ఆస్పత్రి ఆవరణలో నూతనంగా నిర్మించిన మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆమె శుక్రవారం సందర్శించారు. ఎంసీహెచ్ భవనంలో ప్రసూతి వార్డు, ఎల్డీఆర్, ఎస్ఎన్‌సీయూ వార్డుల్లో కలియదిరిగి రోగులతో మాట్లాడారు. జిల్లా ఆస్పత్రిలో గర్భిణులకు, బాలింతలకు అందుతున్న వైద్యసేవలను అక్కడి సూపరింటెండెంట్ రాజుగౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఈఐసీ కేంద్రాన్ని పరిశీలించి, రోజుకు ఎంత మంది పిల్లలు వస్తారు, వారికి ఏవిధమైన వైద్యసేవలు అందుతున్నాయో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అధునాతన ఎంసీహెచ్ నూతన భవనం నిర్మాణం, అక్కడ జరుగుతున్న ప్రసవాలు, కేసీఆర్ కిట్ పథకంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న వైద్యుడు రహీం, ఇతర వైద్యులను సుజాతారావు అభినందించారు. అలాగే జిల్లా కేంద్ర ఆస్పత్రి సేవలను కొనియాడిన ఆమె సూపరింటెండెంట్ రాజుగౌడ్‌ను అభినందించారు. అంతకుముందు పెద్దాపూర్‌లోని మాతృ పునర్వికాస కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ జితేష్‌పటేల్, డీఎంహెచ్‌వో మోజీరాంరాథోడ్, ఎంసీహెచ్‌వో ప్రత్యేక అధికారి డాక్టర్ గాయత్రీదేవీ, ఆర్‌బీఎస్‌కే కోఆర్డినేటర్ శశాంక్‌దేశ్‌పాండే, పీవోడీటీ హిరణ్మయి, ఎన్‌హెచ్ఎం డీపీవో జగన్నాథరెడ్డి, ఆర్ఎంవో సంగారెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లోనే ప్రసవాలు జరగాలి

కొండాపూర్: జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల సాధారణ ప్రసవాలు ఏలా జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ సుజాతారావు ఆరా తీశారు. శుక్రవారం ఢిల్లీ నుంచి ఆమె నేరుగా మల్లేపల్లికి వచ్చి సబ్ సెంటర్‌ను పరిశీలించారు. గ్రామ స్థాయి నుంచి ఎవరూ ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రసవాలకు పోకుండా పీహెచ్‌సీలోనే ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. అక్కడి నుంచి కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చేరుకుని గర్భిణులు, బాలింతలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆపరేషన్ థియేటర్, మెడికల్ ల్యాబ్, ఏఎంసీని, వార్డులను పరిశీలించారు. డాక్టర్ రేష్మాఅంజూమ్, సిబ్బంది అందిస్తున్న వైద్యసేవలపై రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. గర్భిణుల సంఖ్య పెరగడంతో వారంలో రెండు రోజులు సాధారణ ప్రసవాలు, మరో రెండు రోజులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రేష్మాఅంజూమ్ వివరించారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ ఎలా ఉందని ఆస్పత్రికి వచ్చిన బాలింతలను సుజాతారావు అడిగి తెలుసుకున్నారు. ఈ కిట్ వల్ల ఉపయోగాలు ఉన్నాయా? లేవా? అని బాలింతల నుంచి సమాధానం రాబట్టారు. గత ఏప్రిల్ నుంచి ఆగస్టు 11వ తేదీ వరకు 107 సాధారణ ప్రసవాలు, 62 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినట్లు వైద్యులు తెలుపడంతో ఆమె పీహెచ్‌సీ వైద్యులను, సిబ్బందిని శెభాష్ అంటూ పొగిడారు. రోగుల నమోదు ప్రక్రియకు సంబంధించి ఏఎన్ఎంలకు ఇచ్చిన ట్యాబ్‌లను పరిశీలించి ప్రక్రియ బాగుందని, ఇలానే కొనసాగించాలని సూచించారు. ఇదిలా ఉండగా.. కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించడానికి వస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ సుజాతారావు డీఎంహెచ్‌వోకు సమాచారమివ్వడంతో జిల్లా కలెక్టర్ మాణిక్కరాజ్‌కన్నన్ కొండాపూర్ పీహెచ్‌సీలో గంటన్నరపాటు సుజాతరావు కోసం వేచిచూశారు. ఆమె రాగానే జిల్లాలో వైద్యసేవలు, పీహెచ్‌సీల్లో ప్రసవాలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల గురించి కలెక్టర్ వివరించారు. వారి వెంట ట్రైనీ కలెక్టర్ విక్రమ్, జిల్లా వైద్య అధికారులు గాయత్రిదేవీ, శశాంక్ ఉన్నారు.

జహీరాబాద్ ఆస్పత్రిలో సేవలపై ఆరా

జహీరాబాద్: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని శుక్రవారం కేంద్ర బృందం సందర్శించింది. అక్కడి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఇటీవల ప్రారంభమైన ఐసీయూ, ప్రసూతి గదులను పరిశీలించారు. అలాగే కేసీఆర్ కిట్ల పంపిణీ, ప్రసూతి కేసుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ బృందం వెంట జిల్లా కేసీఆర్ కిట్ ఇన్‌చార్జి గాయత్రీదేవి, ఆసుపత్రి వైద్యులు ఉన్నారు.

న్యాయపాలనలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి

మెదక్: న్యాయపాలనలో శిక్షణ పొందేందుకు జిల్లాకు చెందిన బీసీ లా గ్రాడ్యుయేట్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 విద్యాసంవత్సరంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్‌లో శిక్షణ పొందేందుకు ఏ ఫ్యాకల్టీలో అయినా కేంద్ర విశ్వవిద్యాలయం గ్రాంట్స్ కమిషన్ గుర్తించిన విద్యాసంస్థల నుంచి లా కోర్సులో డిగ్రీ పొంది ఉండాలని సూచించారు. 2017, జూలై నాటికి 23 సంవత్సరాల వయస్సు నిండి 35 ఏళ్ల లోపువారు అర్హులన్నారు. అభ్యర్థి సంరక్షకుడి వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూ.లక్ష 50వేలు, పట్టణ ప్రాంతం వారికి రూ.2 లక్షలకు మించరాదని వివరించారు. అభ్యర్థి గతంలో ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ఉండరాదని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు మూడు సంవత్సరాలు న్యాయపాలనలో శిక్షణ పొందాల్సి ఉంటుందని, ఆ సమయంలో ఆర్థికసాయం కల్పిస్తామన్నారు. శిక్షణా కాలంలో నెలకు రూ.1000 స్టైఫండ్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అడ్వకేట్‌గా ఎన్‌రోల్‌మెంట్‌కు రూ.585 రుసుము, పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలుకు రూ.6 వేలు వెచ్చించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణకు 8మంది అభ్యర్థులను ఎంపిక చేసి, శిక్షణ కోసం జిల్లా న్యాయస్థానంలోని ప్రభుత్వ న్యాయవాది, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ ప్రాసిక్యూటర్లకు అనుబంధం చేస్తారన్నారు. అభ్యర్థులు దరఖాస్తులను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో 16వ తేదీ నుంచి పొందవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్ జిరాక్స్, స్థానిక, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, లా డిగ్రీ ఒరిజినల్, కన్సాలిడేట్ ధ్రువీకరణ పత్రాలను 21వ తేదీ లోగా జిల్లా బీసీ కార్యాలయంలో అందజేయాలని ఆమె తెలిపారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలివ్వాలి : డీటీడబ్ల్యూవో

అల్లాదుర్గం: పుట్టినబిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగిస్తే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని, ఆ పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని డీటీడబ్ల్యూవో జ్యోతిపద్మ సూచించారు. శుక్రవారం అల్లాదుర్గంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ కృషితో మాతాశిశు మరణాల సంఖ్య తగ్గిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారంతో సత్ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. పుట్టినబిడ్డకు ఆరు నెలల పాటు తల్లిపాలనే ఇవ్వాలన్నారు. బిడ్డకు పాలిచ్చే సమయంలో పరిశుభ్రతను పాటించాలని, ప్రతిరోజు 8 నుంచి 10 మార్లు బిడ్డకు పాలిచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీనుద్దీన్, ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీవో రత్నమాల, అల్లాదుర్గం, టెక్మాల్, రేగోడ్, పెద్దంకరంపేట మండలాలకు చెందిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి

- బహిరంగ మలవిసర్జనను నివారిద్దాం
- వెంకట్‌రావుపేటలో స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్ ర్యాలీ

అల్లాదుర్గం: మహిళల ఆత్మగౌరం దెబ్బతినకుండా ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని అల్లాదుర్గం మండలం వెంకట్‌రావుపేట గ్రామ సర్పంచ్ శ్రీశైలం, ఎంపీటీసీ సభ్యుడు వీరేందర్ అన్నారు. శుక్రవారం ఆ గ్రామంలో స్వచ్ఛభారత్ గ్రామీణ మిషన్ ర్యాలీని నిర్వహించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతతో ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న రూ.12 వేల ప్రోత్సాహకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసేకోవాలన్నారు. ఇంటింటికీ మరుగుదొడ్డిని నిర్మించుకుని ఓడీఎఫ్ గ్రామంగా గుర్తింపు పొందేలా ప్రజలు సహకరించాలని వారు కోరారు. అనంతరం లబ్ధిదారులకు ప్రోత్సాహక చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేష్‌కుమార్, వీఆర్వో వెంకటేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రాములు పాల్గొన్నారు.



మరుగుదొడ్లను నిర్మించుకున్న లబ్దిదారులకు ప్రోత్సాహక చెక్కులను అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గజ్వేల్‌కూ డ్రగ్స్!

- గజ్వేల్‌నూ ఆవహించిన డ్రగ్స్ భూతం!
- పలువురు విద్యార్థులకు వ్యసనంగా మారిన వైనం!
- హైదరాబాద్ నుంచి గజ్వేల్‌కు తరలిస్తున్న ముఠాలు
- శివారు ప్రాంతాలు అడ్డాగా చేసుకుని డ్రగ్స్ సేవిస్తున్న యువకులు!
- ఇప్పటికే పలువురిపై నిఘా పెట్టిన పోలీసులు



గజ్వేల్‌అర్బన్: గజ్వేల్‌లో మనోళ్లు క్షేమమేనా? అని తల్లిదండ్రులు ఆలోచించాల్సిన సమయం వచ్చేసింది. యూత్, ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులు, డ్రగ్స్‌కు అలవాటు పడ్డట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి పలువురు డ్రగ్స్ గజ్వేల్‌కు సరఫరా చేస్తూ విద్యార్థులకు విక్రయిస్తున్నట్లు సమాచారం. యువకులు, కళాశాల విద్యార్థులు శివారు ప్రాంతా లను అడ్డాగా చేసుకొని డ్రగ్స్ తీసుకుంటున్నారు. అంతేకాకుండా పలుఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను అడ్డాగా చేసుకుని డ్రగ్స్ తీసుకుంటుండగా, ఈ తతంగానికి యజమానులూ సహకరిస్తున్నారు. ఈ దందాపై ఇప్పటికే పోలీసులు, అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తుంది. పలువురిపై నిఘాను ఏర్పాటుచేసినట్లు సమాచారం.

గజ్వేల్ పట్టణంతో పాటు మండలంలో ఇంజనీరింగ్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారు. రోజు రోజుకూ పట్టణం విస్తరిస్తుండడంతో పాటు నయా కల్చర్‌తో పాటూ డ్రగ్స్‌కల్చర్‌కు కూడా అలవాటుపడు తున్నారు. ఆధునిక పోకడల నడుమ యువత పెడదోవ పట్టడంతో పాటు మద్యం, ధూమపానానికి అలవాటు పడ్డారు. ఈ క్రమంలోనే డ్రగ్స్‌కల్చర్ వైపు ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులతో పాటు పలువురు యువకులు అలవాటైనట్లు తెలుస్తోంది. ఒకరి నుంచి మరొకరు డ్రగ్స్ ఊబిలో చిక్కుకుంటున్నారు.

హైదరాబాద్ నుంచి దిగుమతి

హైద్రాబాద్ నుంచి పలువురు యువకులు డ్రగ్స్ తీసుకువచ్చి వ్యాపారం చేస్తున్నారు. సమాజంలో కొంత పలుకుబడి ఉన్న తల్లిదండ్రుల సుపుత్రులే ఈ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు సమాచారం. యూత్‌ను టార్గెట్‌గా చేసుకుని ఈ ముఠా సరుకును విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఫోన్లలో ఇతరులతో మాట్లాడేటపుడు ఎవరికీ అనుమానం రాకుండా కోడ్‌భాషను ఉపయోగిస్తున్నట్లు తెలుస్తుంది.

శివారు ప్రాంతాలే అడ్డా

పట్టణంలోని శివారు ప్రాంతాలను అడ్డాగా చేసుకుని యువత ఈ డ్రగ్స్‌ను సేవిస్తున్నట్లు సమాచారం. హుక్కా మిషన్లను కొనుగోలు చేసుకుని తెచ్చుకున్న యువత హుక్కాలో డ్రగ్స్‌ను కలుపుకుని సేవిస్తున్నారు. ముఖ్యంగా రాజిరెడ్డిపల్లిరోడ్, జూనియర్ కళాశాల మైదానం, పాండవుల చెరువులాంటి ప్రాంతాల్లో ఈ తతంగాన్ని పూర్తి చేస్తున్నట్లు తెలిసింది. మత్తుకు బానిసైన పట్టణానికి చెందిన ఓ యువకుడు ఇప్పటికే రెండుసార్లు ఆస్పత్రిపాలయ్యాడు. మరో వంద మంది యువకులు మత్తులో తూగుతున్నట్లు సమాచారం. అనుమానితులపై ఇప్పటికే పోలీసులు ఓ కన్నేసినట్లు వినికిడి.



ఇలాగైతే కస్టమ్

- మిల్లింగ్‌కు గడువు తేదీ ఆగస్టు 31
- ఇప్పటి వరకు పూర్తయింది 40 శాతమే
- గడువు పెంచాలని కోరుతున్న మిల్లర్లు
- ససేమిరా అంటున్న పౌరసరఫరాల కమిషనర్

ఆంధ్రజ్యోతి, మెదక్ : నిర్దేశిత గడువులోగా ధాన్యం మిల్లింగ్ పూర్తవడం గగనంగా మారింది. ఆగస్టు 31 గడువు కాగా.. ఇప్పటిదాకా కేవలం 40 శాతమే మిల్లింగ్ జరిగింది. 28 రోజుల్లో లక్ష్యాన్ని చేరుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆదేశించింది. లేదంటే సంబంధిత రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తోంది. గడువు పొడగించాలని మిల్లర్లు చేసిన విజ్ఞప్తిని ఆ సంస్థ కమిషనర్ తిరస్కరించారు.

రికార్డు స్థాయిలో ధాన్యం

వర్షాలు భారీగా కురవడంతో గత యాసంగిలో వరి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. అదే స్థాయిలో దిగుబడులు కూడా వచ్చాయి. రికార్డు స్థాయిలో 1.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది. రైతు పండించిన ధాన్యాన్ని జిల్లాలో 179 ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా కొనుగోలు చేశారు. 1.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) విధానంలో సేకరించిన ధాన్యం మిల్లింగ్‌ను జిల్లాలోని 27 పారాబాయిల్డ్ రైస్ మిల్లులకు అప్పగించారు. క్వింటాలుకు 67 కిలోల చొప్పున బియ్యాన్ని తిరిగి పౌరసరఫరాల శాఖకు అప్పగించింది. 1.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సీఎంఆర్ నిబంధనల మేరకు 11.2 లక్షల క్వింటాళ్ల బియ్యాన్ని తిరిగి ఇవ్వాలి. ఆగస్టు 31 లోగా సీఎంఆర్ పూర్తి చేయాలని పౌరసరఫరాల శాఖ ఆదేశించింది. కాని ఇప్పటి వరకు కేవలం 40 శాతం మాత్రమే పూర్తయింది. ఇంకా 60 శాతం వడ్లు మర ఆడించాల్సి ఉంది. 4,300 ఏస్‌లకు గాను మిల్లర్లు ఇప్పటిదాకా 1,651 ఏస్‌ల మేర బియ్యాన్ని సివిల్ సప్లయి శాఖకు అప్పగించారు. జరుగుతున్న మిల్లింగ్‌ను బట్టి చూస్తే నత్తనడకన సాగుతుందని అవగతం అవుతోంది. ఇదే తీరుగ సాగితే మరో రెండు నెలల వరకు సీఎంఆర్ పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు.

గడువు పెంచాలంటున్న మిల్లర్లు

సీఎంఆర్ పూర్తి చేసేందుకు మరో నెల రోజుల గడువు ఇవ్వాలని మిల్లర్లు పౌరసరఫరాల శాఖ అధికారులను కొద్దిరోజుల క్రితం కోరారు. అయితే ఎఫ్‌సీఐతో ఒప్పందం మేరకు బియ్యం ఇవ్వాలంటే ఆగస్టు 31 లోగా పూర్తి చేయాలని ఆ శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ తేల్చిచెప్పినట్లు సమాచారం. గురువారం జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లోనూ ఆయన ఇదే విషయాన్ని స్పష్టం చేశారు.





రైస్‌మిల్, మర పట్టిన బియ్యం (ఫైల్)

పూర్తి చేయకుంటే జరిమానా

గతంలో సీఎంఆర్‌లో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది నిర్దేశిత గడువులోగా మిల్లింగ్ పూర్తి చేయని మిల్లర్లకు జరిమానా విధిస్తామని పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. రబీలో సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆగస్టు 31వ తేదీ లోగా ముడి బియ్యాన్ని ఇవ్వాల్సిందిగా మిల్లర్లను ఆదేశించింది. ఒకవేళ మిల్లర్లు గడువులోగా మిల్లింగ్ పూర్తి చేయని పక్షంలో బాయిల్డ్ రైస్ క్వింటాల్‌కు రూ.25 చొప్పున, ముడి బియ్యానికి రూ.15 చొప్పున చెల్లింపుల్లో కోత విధిస్తారు.

కొంత మంది మిల్లర్లు సీఎంఆర్‌ను పక్కన పెట్టి సొంతంగా ఆర్డర్లు ఉన్నాయంటూ తాత్సారం చేస్తున్నట్లు తెలిసింది. సీఎంఆర్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు రంగంలోకి దిగి పర్యవేక్షిస్తున్నాయి.

లక్ష్యాన్ని చేరుకునేలా ప్రయత్నిస్తున్నాం



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆగస్టు 31లోగా సీఎంఆర్ పూర్తి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. నిత్యం మిల్లుల వారీగా పనితీరును పర్యవేక్షిస్తున్నాం. ఎవరైతే వెనకబడి ఉన్నారో వారిని హెచ్చరిస్తున్నాం. గడువులోగా 100 శాతం మిల్లింగ్ పూర్తయ్యేలా చర్యలు చేపడుతున్నాం.

- రేవతి, డీఎస్‌వో, మెదక్‌జిల్లా

అక్టోబర్ 15 వరకు గడువు ఇవ్వాలి



సీఎంఆర్‌కు ఆగస్టు 31 వరకు ఉన్న గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించారు. అయితే అప్పటిలోగా కూడా ఇది పూర్తి చేసే అవకాశాలు లేవు. భారీగా ధాన్యం మిల్లుల్లో పేరుకపోయి ఉన్నందున అక్టోబర్ 15 వరకు సమయం ఇవ్వాలి.

- చంద్రపాల్, గౌరవాధ్యక్షుడు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం

విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి 'ట్రిపుల్‌ఆర్'

- ప్రమాణాలను పెంచడమే లక్ష్యం
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభం
- ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక తరగతులు
- విద్యార్థి ప్రతిభ కనబర్చకపోతే ఉపాధ్యాయుడే బాధ్యుడు

వెల్దుర్తి: రాష్ట్ర ప్రభుత్వం సర్కారు పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రవేశపెట్టిన ట్రిపుల్‌ఆర్ పథకం వెల్దుర్తి మండలంలో ప్రారంభమైంది. దీని ద్వారా విద్యార్థులకు అభ్యాసనాభివృద్ధి కోసం చదవడం, రాయడం మ్యాథ్స్ (గుణకారం, భాగహారం, సంకలనం, తీసివేత)లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు 60 రోజుల పనిదినాల్లో పాఠశాలల్లో కొనసాగిస్తున్నది. ప్రతి విద్యార్థీ ప్రతి సబ్జెక్టు చదువుకునేలా, రాయడంలో అవగాహన పెంచుతుంది. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను బట్టి గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి ఒక్కో ఉపాధ్యాయుడిని నియమిస్తారు. ఇప్పటికే పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు ప్రారంభం కాగా పది రోజులకోసారి విద్యార్థులు నైపుణ్యాన్ని తెలుసుకునేందుకు పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గ్రూపులోని విద్యార్థులందరూ 60 రోజుల ప్రత్యేక తరగతులకు తప్పని సరిగా హాజరైలా చూసి 70 శాతం ప్రతిభ కనబర్చకపోతే సారథ్యం వహిస్తున్న ఆ ఉపాధ్యాయుడినే బాధ్యుడిని చేస్తూ చర్యలు తీసుకునేందుకు విద్యాశాఖ ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిసింది. ఇప్పటికే ప్రారంభమైన ఈ పథకం అమలుపై రాష్ట్ర, జిల్లా, మండల మానిటరింగ్ కమిటీలు పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి.



చదువుకుంటున్న విద్యార్థులు (ఫైల్)

అన్ని పాఠశాలల్లో ప్రారంభం



వెల్దుర్తి మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ట్రిపుల్‌ఆర్ పథకం ప్రారంభమైంది. విద్యార్థులకు అభ్యాసనాభివృద్ధి కోసం నాణ్యమైన విద్యనందించి, విద్యాప్రమాణాలు పెంచేందుకు ఈ పథకం దోహదపడుతుంది. మండలవ్యాప్తంగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ అమలు తీరును పరిశీలిస్తున్నాం.

- ఎంఈవో యాదగిరి

ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం



ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ప్రవేశపెట్టిన ట్రిపుల్‌ఆర్ పథకాన్ని మా పాఠశాలలో అమలు చేస్తున్నాం. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం. విద్యార్థుల సంఖ్య ఆధారంగా గ్రూపులు ఏర్పాటు చేసి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నాం. సబ్జెక్టులపై అవగాహన పెంచుతున్నాం.

- శ్రీశైలం హెచ్‌ఎం, అందుగులపల్లి

సినిమాలు

నర్సాపూర్

సాయి	జయ జానకీనాయక
శ్రీనివాస	నేనేరాజు నేనే మంత్రి

రామాయంపేట

సంతోష్	నక్షత్రం
సాయిరామ్	ఫిదా

పెద్దశంకరంపేట

లక్ష్మి	జయ జానకీనాయక

మెదక్

సినీమ్యాక్స్	ఫిదా
గంగినేని	నేనేరాజు నేనే మంత్రి
సాగర్	లై



స్వామీజీతో వైశ్యసంఘం నేతలు

పుట్టిన ప్రతిజీవి కాలగర్భంలో కలవక మానదు

• కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రతిష్టా మహోత్సవంలో కృష్ణానంద స్వామీజీ

రామాయంపేట: పుట్టే ప్రతీజీవి కాలగర్భంలో కలవకతప్పదని కృష్ణానంద స్వామీజీ పేర్కొన్నారు. పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రతిష్టామహోత్సవానికి ఆయన శుక్రవారం చేరుకున్నారు. ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి మాట్లాడుతూ మానవుడు జ్ఞానం ద్వారా మోక్షం పొందే అవకాశం ఉందన్నారు. సృష్టికి మూలం ఆదిశక్తి, పరాశక్తి, జ్ఞానశక్తి కాగా బ్రహ్మ, విష్ణువులు తమ మహోత్సహంతో పంచభూతాలు నిర్మించి మూల వస్తువు ద్వారా మానవునికి కావాల్సిన జ్ఞానాన్ని పెంపొందించగలిగారన్నారు. అందువల్ల ప్రపంచంలో అన్ని జీవులకన్నా మానవుల జ్ఞానం గొప్పదన్నారు. అనంతరం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో కృష్ణానంద స్వామీజీని ఘనంగా సన్మానించారు.

పేటలో పోలీసు కవాతు

రామాయంపేట: శాంతిభద్రతల నేపథ్యంలో శుక్రవారం ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించింది. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి మొదలైన ఈ కవాతు పురవీధులగుండా తిరిగింది. ఆర్‌ఏఎఫ్ పోలీసులతో పాటు సీఐ వెంకట్‌రెడ్డి, ఎస్‌ఐ నాగార్జునగౌడ్‌ల ఆధ్వర్యంలో గంట పాటు దీనిని కొనసాగించారు. జిల్లాలో 14వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఫ్లాగ్‌మార్చ్‌లో భాగంగా ఈ రోజు పట్టణంలో చేపట్టామన్నారు.

సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలి

• బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నవీన్‌గౌడ్



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

నిజాంపేట: తెలంగాణ ప్రాంత ప్రజల ఆత్మాభిమానానికి గుర్తుగా నిజాం నిరంకుశ పాలనను ఆ నాటి తెలంగాణ ప్రజలు చేసిన సాయుధ పోరాటాన్ని చరిత్రలో నిలిపే విధంగా సెప్టెంబర్ 17వ తేదీన ప్రభుత్వం తెలంగాణ స్వాతంత్ర్య దినోత్సవంగా జరపాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నవీన్‌గౌడ్ నిజాంపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సుధాకర్‌రెడ్డి, బైండ్ల లక్ష్మణ్, దశరథం పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణి

మెదక్ రూరల్: రాజ్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్రభుత్వం పంపిణీ చేసిన దుస్తులను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు రామస్వామి ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులందరికీ దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, మాధవి, లత పాల్గొన్నారు.



రాజ్‌పల్లిలో దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

భూగర్భ జలాలు పెంపొందించేందుకే 'వాటర్‌షెడ్'

• మెదక్ వాటర్ షెడ్ పీవో శశిరేఖ

రేగోడు: భూగర్భజలాలను పెంచేందుకే వాటర్ షెడ్ పథకాలు అమలు చేస్తున్నామని వాటర్‌షెడ్ పీవో శశిరేఖ అన్నారు. శుక్రవారం రేగోడు మండలంలోని వాటర్‌షెడ్ గ్రామాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రైతులకు అనుసంధానంగా పనులు చేయడం జరుగుతుందని అన్నారు. భూగర్భజలాలను పెంచేందుకు ఊట కుంటలు, చెక్ డ్యాంలు నీరు తక్కువగా ఉన్న బోర్ల వద్ద ఇంకుడుగుంతలు ఏర్పాటుచేయడం జరుగుతుందని అన్నారు. వాటర్‌షెడ్ గ్రామాల తీర్మానంలో 20 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరం అందిస్తామని అన్నారు. పశువుల వైద్యం, దాని ఏర్పాటుకు నిధులు కేటాయిస్తామని అన్నారు. 2009-2010 సంవత్సరంలో ఏర్పాటైనా వాటర్‌షెడ్ ప్రాజెక్టు మిగులు నిధులు రెండునెలల్లో పూర్తి చేయిస్తామని అన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన వాటర్‌షెడ్‌పై గ్రామాలలో సర్వేలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బస్వనప్ప, జేఈ భగవన్‌రెడ్డి, టీఏ జగదీశ్వర్, టీవో రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



వాటర్‌షెడ్ పథకాన్ని వివరిస్తున్న పీవో శశిరేఖ

బాల్యవివాహాలు వద్దు

• గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

• ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతిపద్మ

రామాయంపేట: గర్భిణులు పౌష్టికాహారం తీసుకుని పండంటిబిడ్డను కనాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతిపద్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం రామాయంపేట ఐసీడీఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జ్యోతిపద్మ మాట్లాడుతూ బాలింతలు తమ శిశువులు ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పటికప్పుడు సరైన ఆహారం తీసుకోవడం మంచిదన్నారు. అంతేగాక శిశువులకు తల్లిపాలు అందిస్తేనే భవిష్యత్తులో ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. కాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికల చదువు, పౌష్టికాహారం అందిస్తుందన్నారు. ఇటీవల గురుకులాలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. అందువల్ల బాల్యవివాహాలకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. అలాకాక చిన్నపిల్లలకు పెళ్లిళ్లు చేస్తే తల్లితండ్రులే శిక్షార్హులౌతారన్నారు. సమావేశంలో సీడీపీవో జ్యోతిర్మయి, సూపర్‌వైజర్లు శారద, లక్ష్మి, సూర్యకళలు ఉన్నారు.

కొండాపూర్‌లో మరుగుదొడ్ల నిర్మాణం

రేగోడు: స్వచ్ఛభారత్‌లో భాగంగా కొండాపూర్‌లో ఇంటింటికీ మరుగుదొడ్లు నిర్మించుకుంటున్నారని గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ అన్నారు. శుక్రవారం మరుగుదొడ్ల నిర్మాణాలను ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ దశరత్, దగ్గర ఉండి చేయించారు. ప్రతి ఒక్క కుటుంబానికి మరుగుదొడ్డి ఉండాలని అన్నారు.



కొండాపూర్‌లో నిర్మాణం జరుగుతున్న మరుగుదొడ్డి

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

గజ్వేల్ అర్బన్: ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసు కోవాలని జీపీఎస్సీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని 8, 9వ వార్డులకు చెందిన గొల్లకుర్మలకు సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ అరుణ భూపాల్‌రెడ్డి, కౌన్సిలర్ వసీంఖాన్, కమిషనర్ శంకర్, పశువైద్యాధికారులు వెంకటేశ్వర్లు, నరేందర్‌రెడ్డి, ఆశారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణి

• మండలానికి 4,342 దుస్తులు

• ఒకే విద్యార్థికి రెండు జతలు : ఎంఈవో అశోక్‌రావు

రేగోడు: ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రెండు జతల దుస్తులు అందజేయడం జరుగుతుందని ఎంఈవో అశోక్ రావు అన్నారు. శుక్రవారం మండ లంలోని టి.లింగంపల్లి, జగిర్యాల, పాఠశాలలో విద్యార్థులకు దుస్తు లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రేగోడు మండలంలోని 20 ప్రాథమిక, రెండు ప్రాథమికోన్నత, నాలుగు ఉన్నత, రేగోడు మోడల్ పాఠశాలలో చదువుతున్న ఒకటి నుంచి ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యా ర్థులకు దుస్తువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మండలానికి 4342 జతల దుస్తువులు వచ్చాయని ఒక విద్యార్థికి రెండుజతల చొప్పున అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో వసతులు, విద్యా, మధ్యాహ్న భోజనం దుస్తువులు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి సర్పంచ్ సుమంత, జగిర్యాల ఉపసర్పంచ్ నర్సింలు, నాయకులు వినోద్, రాములు, బస్వరాజ్, ఉపాధ్యాయులు ఉన్నారు.



జగిర్యాల పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంఈవో అశోక్

రెండు బైకులు ఢీ : ముగ్గురికి గాయాలు

రామాయంపేట: రామాయంపేట మండల పరిధి అక్కన్నపేట రహదారిపై రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ముగ్గురు గాయపడ్డారు. ఈ ప్రమాదం శుక్రవారం సాయం త్రం జరిగింది. అక్కన్నపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాజశేఖర్ విధులు ముగించుకుని రామాయంపేట వైపు వస్తుండగా.. మరో బైకుపై వెళ్తున్న పిట్ల ఎల్లం ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో వీరిరువురితో పాటు బషీరోద్దీన్ గాయపడ్డారు. బాధితులను 108అంబులెన్సులో చికిత్సని మిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడ్డ బాధితులు

తిమ్మాయిపల్లిలో రెవెన్యూ రికార్డుల సర్వే ప్రారంభం

హవేళీఘణపూర్: మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో భూమి రికార్డుల తప్పుల సవరణ కార్యక్రమాన్ని శుక్రవారం వీఆర్ వో కిష్టయ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులకు రైతులందరూ సహకరించాలని, గ్రామంలో వలస వెళ్లిన రైతులందరికీ వారికి తెలియజేయాలని కోరారు. గ్రామంలో 680 మంది పట్టాదారు రైతులు ఉన్నారని, 1523 ఎకరాల భూమి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునితాశ్రీనివాస్, రైతులు సిద్దయ్య, బాలమ్మ, బాబుమియా, మల్లయ్య, రాజు, లింగం, బాలేష్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు



రికార్డులను సవరణ చేస్తున్న వీఆర్‌వో కిష్టయ్య

వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్‌కు టీజీవీపీ విద్యార్థి నేతల వినతి



జిల్లా కలెక్టర్ భారతి హోళికేరికి వినతి పత్రం అందజేస్తున్న తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు

మెదక్ అర్బన్: జిల్లాలోని వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలంగాణ విద్యార్థి పరిషత్ నేతలు జిల్లా కలెక్టర్ భారతి హోళికేరికి శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టీజీవీపీ జిల్లాఅధ్యక్షుడు వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఐదురోజుల నుంచి మెదక్‌జిల్లాలో ఉన్న అన్నీ హాస్టళ్లను పర్యటించామని, విద్యార్థులు అనేక సమస్యలతో సాహసం చేస్తున్నారన్నారు. చేగుంటలోని బీసీ హాస్టల్ ఆవరణలో పందులు, కుక్కలు యధేచ్ఛగా స్వైరవిహారం చేస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. అదే విధంగా రామాయంపేట, కొల్చారం, పాపన్నపేట, హవేళీ ఘణపూర్, నార్సింగి, మెదక్ వసతిగృహాలను పరిశీలించి సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నామన్నారు. వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కృషి చేయాలని జిల్లా కలెక్టర్‌కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ, నాయకులు భూమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతిని అందజేస్తున్న దృశ్యం

పట్టుదలతో చదవాలి

- ఇంటర్ జిల్లా నోడల్ అధికారి నర్సింలు

మెదక్ అర్బన్: విద్యార్థులు పట్టుదలతో చదవాలని ఇంటర్ జిల్లా నోడల్‌అధికారి డా. నర్సింలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మాయ గార్డెన్‌లో గీతా జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. అలాగే సెల్‌ఫోన్, మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదన్నారు. మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ మాట్లాడుతూ చదువుతోపాటు సమాజాన్ని మార్చాలంటే మంచి నాయకత్వ లక్షణాలు విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. అనంతరం ఇంటర్ ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన శ్రీశైలం, బైపీసీవిభాగంలో ప్రవీణ్, హర్షిత, చైతన్య, వాజీద్, సౌమ్య, నాగమణి, మౌనిక రాష్ట్రస్థాయి ర్యాంకర్లకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రసాద్‌రావు, చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ శ్రీశైలం, అధ్యాపకులు రామారావు, శ్రీధర్, మల్లేశం, శ్రీనివాస్, జ్యోతి, విజయ్‌కుమార్, నిశాంత్, సాయిరాం, శశికుమార్, రమేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'



పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న మహేష్‌కుమార్

మెదక్ అర్బన్: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పీఆర్టీయూ పట్టణశాఖ ఆధ్వర్యంలో మెదక్‌లోని వివిధ ప్రాంతాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, పట్టణ, మండల, హవేళీఘణపూర్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, రామకృష్ణ, సతీష్‌రావు, జిల్లా కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, సతీష్‌కుమార్, రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించాలి

- బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్



మెదక్ అర్బన్: ఎస్సీకార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణాలను అర్హులైన వారిని గుర్తించి అందించాలని బీజేపీ దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ ఓ ప్రకటనలో కోరారు. కొందరు క్రిష్టియన్స్ ఎస్సీలమని చెప్పుకుని కార్పొరేషన్ రుణాలు పొందుతున్నారన్నారు. అధికారులు లబ్ధిదారుల ఎంపికలో అర్హులైన ఎస్సీలను గుర్తించి రుణాలు అందజేయాలన్నారు. అనర్హులకు రుణాలు మంజూరుచేస్తే జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామన్నారు.

స్ఫూర్తియాత్రపై ప్రభుత్వ దమనకాండ

మెదక్ అర్బన్: టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం యాత్రను శుక్రవారం కామారెడ్డి జిల్లా బస్వాపూర్ దగ్గర అడ్డుకొని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తెలంగాణ విద్యావం తుల వేదిక, జాయింట్ యాక్షన్ కమిటీ మెదక్‌జిల్లా శాఖ బాధ్యులు పీడీ ఆనందం, కృష్ణ, నరహరి, బాల్‌రాజు, విజయ్‌కుమార్, దయాసాగర్, గణేష్ తీవ్రంగా ఖండించారు. ఉద్యమకారుల స్ఫూర్తియాత్రపై ప్రభుత్వం దమనకాండ కొనసాగిస్తుందన్నారు. మీటింగ్ కోసం ఏర్పాటు చేసిన టెంటును కూల్చడం సమంజసం కాదన్నారు.

మండల విద్యాధికారిని కలిసిన ఎస్టీయూ నాయకులు



మండల విద్యాధికారిని సన్మానిస్తున్న ఎస్టీయూ నాయకులు

మెదక్ రూరల్: సకల జనుల సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం మంజూరు చేసిన 16 సంపాదిత సెలవులను మంజూరు చేయాలని మెదక్, హవేళీఘణపూర్ ఎస్టీయూ బాధ్యులు ఎంఈవో నీలకంఠంకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సకల జనుల సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేసిందన్నారు. అలాగే ఎన్‌పీఆర్ సర్వేకు సంబంధించి మూడు సీసీఎల్‌లను కూడా మంజూరు చేయాలని కోరారు. అలాగే రెండు మండలాలకు ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన నీలకంఠంను పూలు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల అధ్యక్ష కార్యదర్శులు యాదవరెడ్డి, సిద్దిరాములు, బాలకృష్ణ, అరుణ్, జిల్లా సీనియర్ నాయకులు సదన్‌కుమార్, వసంత్, మల్లారెడ్డి, రాజగోపాల్, దేవదాస్, కిష్టయ్య, వెంకన్న, నాగరాజు, మధు, సిద్దిరాములు, రాజ్‌కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

డ్రైవర్ కం ఓనర్ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

మెదక్ రూరల్: డ్రైవర్ కం ఓనర్ పథకంకోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులు ఈ నెల 16న జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి ఓ ప్రకటనలో తెలిపారు. డ్రైవర్, కం ఓనర్ పథకం కింద జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వారంతా 10 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. దరఖాస్తుదారులు వారి వెంట డ్రైవింగ్ లైసెన్స్, బ్యాడ్జీ, కుల, ఆదాయ, స్థానిక నివాస ధ్రువపత్రాలు, పాన్‌కార్డు, ఆధార్‌కార్డుతో పాటు విద్యార్హత ఒరిజినల్ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

'చదువుతోనే బంగారు భవిత'

హవేళీఘణపూర్: చదువుతోనే బంగారు భవిత ఉంటుందని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవార హవేళీఘణపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కిషన్, సర్పంచ్ సునీతసాయిలు, ఎంపీటీసీ శ్రీకాంత్, వార్డు సభ్యుడు శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

- ఈవోపీఆర్డీ కోటిలింగం



ముగ్గుల పోటీల దృశ్యం

చిన్నశంకరంపేట: పరిశుభ్రత అందరి బాధ్యత అని ఈవోపీఆర్డీ కోటిలింగం అన్నారు. శుక్ర వారం మండలంలోని ఆయా గ్రామాల్లో డ్వాక్రా మహిళలకు బహిరంగ మలవిసర్జన స్వేచ్ఛా వారోత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9న సేచ్ఛావారోత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో చారి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, వెలుగు సీసీ స్వామి, స్వప్న, ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ ప్రశాంతం



తరగతులను బహిష్కరిస్తున్న విద్యార్థులు

మెదక్ అర్బన్: కేంద్రప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మెదక్‌లో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఎంఎస్‌ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి సింహాచలం మాట్లాడుతూ ఈ పార్ల మెంటు సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్, నర్సింలు, సురేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

హవేళీఘణపూర్ పాఠశాలను సందర్శించిన ఎంఈవో



పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో నీలకంఠం

హవేళీఘణపూర్: ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్‌స్థాయి విద్యాప్రమాణాలు అందిస్తున్నామని హవేళీఘణపూర్ మండల ఎంఈవో నీలకంఠం పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన హవేళీఘణపూర్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని, వందశాతం ఫలితాలు సాధించాలని, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామేశ్వరప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్, నాగరాజు, శ్యాంసుందర్, సంగీత, వనజాక్షి, గోపాల్‌గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

ఏఎస్పీకి వినతి

మెదక్ క్రైం: ఇంటిదారికి అడ్డంగా గోడ నిర్మాణం చేస్తున్నవారిని అడ్డుకోబోతే కొందరు వ్యక్తులు తమపై దాడి చేశారని, వెంటనే స్థానిక ఎస్ఐకి ఫిర్యాదు చేసి 24 గంటలు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని నర్సాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు రాములు శుక్ర వారం మెదక్ పోలీస్‌జిల్లా కార్యాలయంలో ఏఎస్పీ రాంచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాములు తమకు న్యాయం చేయాలని కోరారు.



పోతులబోగూడలో భగీరథ పైపులైన్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

మిషన్ భగీరథతో స్వచ్ఛమైన తాగునీరు

శివ్వంపేట: మండలంలోని పోతులబోగూడలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సర్పంచ్ కళమ్మ మిషన్ భగీరథ అంతర్గత పైపులైన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. అందులో భాగంగా త్వరలో ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా అవుతుందన్నారు. అదేవిధంగా గ్రామంలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్జున్, యాదాగౌడ్, గడ్డమీది కృష్ణాగౌడ్, శ్రీనివాస్, శరభయ్య, నాగేశ్వర్‌రావు తదితరులున్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ర్యాలీ

చిలప్‌చెడ్: మండలంలోని ఫైజాబాద్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున మరుగుదొడ్లు నిర్మించుకొని స్వచ్ఛభారత్‌ను విజయవంతం చేసే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దయానంద్‌రెడ్డి, పద్మలత, కనకయ్య, నవీన్, కుమార్, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ సిబ్బంది సమ్మె నోటీసు

నర్సాపూర్: ఐకేపీలో మండలస్థాయి అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లుగా పని చేస్తున్న సిబ్బంది శుక్రవారం మండల ఏపీఎం గౌరీశంకర్‌కు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకుడు మల్లేశం మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా పని చేస్తున్నా తమకు సరైన గుర్తింపు లేదన్నారు. ప్రభుత్వం తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు పట్టించుకోలేదని, దీంతో ఈనెల 16వ తేదీ నుంచి సమ్మె చేయాలని సంఘం నిర్ణయించినందున నోటీసు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, భీమా సౌకర్యం, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని, అటెండర్లకు కూడా కనీస వేతనం అమలు చేయాలన్న డిమాండ్‌తో సమ్మె చేయనున్నట్లు మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది సురేశ్, లక్ష్మీ, నవనీత, హేమలత, లక్ష్మీ తదితరులున్నారు.

అధిక లోడుతో ఒరిగిన బస్సు

నర్సాపూర్‌రూరల్: నర్సాపూర్ నుంచి పటాన్‌చెరు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణికులు అధిక ఉండటంతో శుక్రవారం నర్సాపూర్‌లో ఓ పక్కకు ఒరిగిపోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బీహెచ్‌ఈఎల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రతి రోజు నర్సాపూర్ నుంచి వయా నత్నాయపల్లి మీదుగా పటాన్‌చెరు వరకు వెళ్తోంది. అయితే ఈ మార్గంలో బస్సుల సంఖ్య తక్కువగా ఉండటంతో ప్రతి బస్సులోనూ అధికంగా ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. పైగా శుక్రవారం నర్సాపూర్‌లో సంత కావడంతో విద్యార్థులతో పాటు సంతకు వచ్చిన ఆయా గ్రామాల ప్రజలు ఉన్న ఒక్క బస్సులో కిక్కిరిసి ఎక్కడంతో బస్టాండు నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ఎన్నో ఇబ్బందుల మధ్య వస్తూ ఒక వైపు ఒరిగిపోయింది. దీంతో డ్రైవర్ అధిక లోడు ఉండటం వల్ల బస్సు నడువడం లేదంటూ నిలిపివేశాడు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నత్నాయపల్లి మీదుగా బస్సులను మరిన్ని పెంచాల్సిన అవసరముందని స్థానికులు కోరుతున్నారు.

చాముండేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు

చిలప్‌చెడ్: మండలంలోని చిట్కూల్ గ్రామ శివారులోని చాముండేశ్వరీ ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు కుంకుమార్చనలు చేశారు. నవ దంపతులు కుంకుమార్చన, మహిళలు వరలక్ష్మీవ్రతాల్లో పాల్గొన్నారు. అమ్మవారికి ఒడిబియ్యం, ముడుపులు, కానుకలు సమర్పించారు. పూజారులు ప్రభాకర్‌శర్మ, సుబ్రమణ్యశర్మ పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కలెక్టర్‌గారూ.. మాకు న్యాయం చేయండి

- జాగీర్‌దారు భూములని రియల్ వ్యాపారులు బెదిరిస్తున్నారు
- తాతల కాలం నుంచి ఈ భూమినే నమ్ముకున్నాం..
- కూకుట్లపల్లి రైతుల ఆవేదన





కూకుట్లపల్లిలో తమ భూములను చూపిస్తున్న బాధిత రైతులు, భూములను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీశైలం

కౌడిపల్లి: తరతరాలుగా భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న తమపై కొందరు రియల్ వ్యాపారులు భూములు మేము కొనుగోలు చేశామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని, తమ కుటుంబాలకు కలెక్టర్‌గారే న్యాయం చేయాలని బాధిత రైతులు మొరపెట్టుకుంటున్నారు. శుక్రవారం కౌడిపల్లి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన కూకుట్లపల్లి బాధిత రైతులు జెట్టి రామయ్య, బట్టిగారి ఊషయ్య, గొల్ల చిన్నభూమయ్య, గొల్ల పెద్దభూమయ్య, కృష్ణారావు, జంగం భట్టయ్య తదితరులు తమకు జరుగుతున్న అన్యాయంపై కన్నీటి పర్యంతమయ్యారు. కూకుట్లపల్లి గ్రామంలోని సర్వే నెంబరు 177, 178, 180, 184లలో టెనెన్సీ చట్టం ప్రకారం 34ఎకరాల 29గుంటల భూమి (జాగీరుదారు)ని రక్షిత కౌలుదారులకే వర్తిస్తుందని అప్పట్లో ఉత్తర్వులు జారీ చేశారన్నారు. 1948 సంవత్సరంలోనే జాగీరుదారు భూములను రద్దుచేస్తూ ఆ భూముల్లో ఖాస్తుదారులుగా ఉన్న నిరుపేద రైతులకు పూర్తి హక్కు కల్పించారని వారు వివరించారు. అయినప్పటికీ 1950 సంవత్సరంలో కూకుట్లపల్లి గ్రామానికి చెందిన గొల్ల పెద్దభూమయ్య, గొల్ల చిన్నభూమయ్యకు జాగీర్‌దారు వంశీయులు సర్వే నెంబరు 177, 178, 180, 184లో 34 ఎకరాల 29గుంటల భూమిని (డాక్యుమెంట్ నెంబరు 917757) విక్రయించారన్నారు. కాగా జాగీరుదారుల భూమిపై తమకే హక్కులున్నాయంటూ కొందరు రియల్ వ్యాపారులకు పేదల బెదిరిస్తున్నరన్నారు. గ్రామంలో అశాంతిని నెలకొల్పిన జాగీరుదారుల హక్కులను రద్దు చేసి, తిరిగి నిరుపేద రైతులకు పూర్తి హక్కు లభించేలా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ భారతిహోళికేరి సూక్ష్మస్థాయి విచారణ జరిపి, భూమినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఆ భూమిపై పూర్తి హక్కు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కూకుట్లపల్లి గ్రామ రైతులు కోరుతున్నారు.

బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తాం

కూకుట్లపల్లి గ్రామ బాధిత రైతులకు తమవంతు న్యాయం చేస్తామని ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీశైలం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆ గ్రామాన్ని సందర్శించి సర్వే నెంబర్లు 177, 178, 180, 184లలోని 34ఎకరాల 29గుంటల భూమిని పరిశీలించారు. ఏళ్లుగా రక్షిత కౌలుదారులుగా ఉన్న బాధిత రైతులకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ సర్వే నెంబర్లలోని భూమిని ఏడీఏ సర్వే చేసేంత వరకు హద్దులు ఎక్కడున్నాయో గుర్తించలేమన్నారు. త్వరలో జిల్లా స్థాయి సర్వేయర్లతో ప్రత్యేక సర్వే నిర్వహిస్తామన్నారు. వీరి వెంట ఆర్ఐ ప్రసాద్, వీఆర్‌వోలు ఉన్నారు.

ఈ-పాస్‌తోనే రేషన్ పంపిణీ

- ఆర్డీవో వెంకటేశ్వర్లు

నర్సాపూర్‌రూరల్: రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ-పాస్ మిషన్లను ప్రవేశపెట్టిందని నర్సాపూర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండలంలోని ఆద్మాపూర్ రేషన్ దుకాణంలో ఈ-పాస్ మిషన్ ద్వారా రేషన్ సరుకుల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా లబ్ధిదారులకు అందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ-పాస్ మిషన్లను ప్రవేశపెట్టిందన్నారు. నర్సాపూర్ డివిజన్‌లో కల్యాణలక్ష్మి, షాధీ ముబారక్ పథకాల ద్వారా 5కోట్ల రూపాయలు పంపిణీ చేశామన్నారు. మరో 244 మంది లబ్ధిదారులకు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలో పంపిణీ చేస్తామన్నారు. రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పైలట్ ప్రాజెక్టుగా మండలంలోని జక్కపల్లి గ్రామాన్ని ఎంపిక చేశామని ఆయన పేర్కొన్నారు. వీఆర్‌వోలు గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండాలని, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మనోహరచక్రవర్తి, సర్పంచ్ జితేందర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నాయికోటి నాగరాజు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనంద్‌కుమార్, డీలర్లు జైపాల్, మల్లేశం, వీఆర్‌వో ధన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



ఆద్మాపూర్‌లో ఈ-పాస్ మిషన్‌తో రేషన్ సరుకులను అందజేస్తున్న ఆర్డీవో వెంకటేశ్వర్లు

భూ సమస్యల పరిష్కరించాలి

కౌడిపల్లి: గ్రామాల్లోని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది కృషి చేయాలని నర్సాపూర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం కౌడిపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన టెలికాన్ఫరెన్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీఆర్‌వోలకు పలు సూచనలిచ్చారు. అన్ని గ్రామాల్లో పట్టాదారులను, భూమి విస్తీర్ణం క్షుణ్ణంగా పరిశీలించే బాధ్యత వీఆర్‌వోలపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీశైలం, ఆర్ఐ ప్రసాద్, వీఆర్‌వోలు మల్లేశం, వెంకటస్వామి, రాజు, రమేశ్ తదితరులున్నారు.

రెడ్డిపల్లి పాఠశాలను సందర్శించిన డీఈవో

నర్సాపూర్‌రూరల్: మండలంలోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం డీఈవో సరోజినిదేవి సందర్శించారు. పాఠశాల రికార్డులను, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుశాతాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. గణితం, తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టుల్లో పలు ప్రశ్నలను విద్యార్థులను అడుగగా వారు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా డీఈవో సరోజినిదేవి విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి నాగేశ్వర్‌నాయక్, పాఠశాల హెచ్‌ఎం షఫియోద్దీన్, ఉపాధ్యాయులు రాజు, పద్మావతి, సత్యప్రభ, ప్రతిక్‌రెడ్డి, వెంకటేశం తదితరులున్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

కొల్చారం: పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టి పలు అభివృద్ధి పథకాలను ప్రజలకు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అంసానిపల్లిలో మరుగుదొడ్ల నిర్మాణ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులను మంజూరు చేశారని తెలిపారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ, ఆసరా పెన్షన్లు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

రుబెల్లా టీకాపై వ్యాసరచన పోటీలు

నర్సాపూర్‌రూరల్: పట్టణంలోని ఎంఆర్సీ భవనంలో శుక్రవారం రుబెల్లా టీకాపై విద్యార్థులకు వ్యాసరచణ పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో జెమిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుబెల్లా టీకాపై విద్యార్థులకు వ్యాసరచణ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించామని, ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు తదితరులున్నారు.

ఆశ్రమంలో శతచండీయాగం

కొల్చారం: మండలంలోని పైతెరలో మాధవానంద స్వామి ఆశ్రమంలో వేధపండితులతో శుక్రవారం శతచండీయాగం అంగరంగవైభవంగా చేపట్టారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ శతచండీయాగంలో వేధపండితులతో పాటు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అన్నదానం తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు పూజారులు తెలిపారు.



ఆశ్రమంలో యాగం చేస్తున్న వేదపండితులు



రికార్డు స్థాయిలో ఎవెన్యూ ప్లాంటేషన్

● ఘనపూర్‌లో ఒకేరోజు 2వేల మొక్కల ప్లాంటేషన్ ● 40వేల మొక్కలను రక్షించి రికార్డు సృష్టించేందుకు సిద్ధమవుతున్న యువత

● గతయేడాది మల్కాపూర్‌లో... ఈయేడాది ఘనపూర్‌లో

తూప్రాన్/రూరల్: హరితహారంలో తూప్రాన్ మండలం ఈయేడాది మరో రికార్డును నెలకొల్పేందుకు కృషి చేస్తోంది. గతయేడాది ఒకేరోజు లక్ష మొక్కల ప్లాంటేషన్ చేపట్టి రికార్డును సాధించారు. మండలంలోని మల్కాపూర్‌లో గతయేడాది హరితహారం కార్యక్రమంలో లక్ష మొక్కల ప్లాంటేషన్‌ను నిర్వహించారు. జూలై 29న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్లాంటేషన్‌కు శ్రీకారం చుట్టారు. ఈయేడాది మండలంలోని ఘనపూర్ యువత మరో రికార్డును నెలకొల్పడానికి సిద్ధమవుతున్నారు. ఘనపూర్ గ్రామానికి నిర్ధేశించిన 40వేల మొక్కలను నాటడంతో పాటు, ప్రతి మొక్కను రక్షించే చర్యలు తీసుకుంటున్నారు. కాగా శుక్రవారం ఘనపూర్ యువకులు పెద్దఎత్తున గ్రీన్ టీషర్టులు ధరించి గజ్వేల్ ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి ఘనపూర్ మీదుగా వెంకటాపూరం అగ్రహారం వరకు రోడ్డుకు ఇరువైపులా మూడు కిలోమీటర్ల పొడవునా నీడనిచ్చే రెండు వేల మొక్కలను నాటారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని పెంచే భాధ్యతను కూడా చేపడతామని ప్రతిన భూనారు. ఇప్పటికే 20వేల మొక్కలు నాటగా, మరో 20వేల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు తయారుచేశారు. రెండు రోజుల క్రితం వర్షం కురియడంతో లక్ష్యంలో మిగిలిపోయిన 20వేల మొక్కలను నాటేందుకు సిద్దమవుతున్నారు. తూప్రాన్ ఆర్డీవో ఓజే మధు, ఎంపీడీవో చెన్నమనేని శ్రీనివాస్‌రావు, జడ్పీటీసీ సుమనవిజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ స్వామి, స్వచ్ఛఘనపూర్ యువకులు, గ్రామస్థులు, అధికారులు పెద్దఎత్తున హాజరై ఎవెన్యూ ప్లాంటేషన్ ప్రారంభించారు. గత యేడాది మల్కాపూర్ జిల్లాలో ఓ రికార్డును నెలకొల్పితే, ఈయేడాది ఘనపూర్‌లో భారీగా ఎవెన్యూ ప్లాంటేషన్ చేపట్టి 40వేల మొక్కలను నాటి రక్షించేందుకు చర్యలు తీసుకోవడం మరో రికార్డు కానుంది.





ఘనపూర్‌లో మొక్కను నాటుతున్న ఆర్డీవో మధు,యువకులు, రోడ్డుపక్కన మొక్కను నాటుతున్న యువకులు



ఘనపూర్‌లో రోడ్డుకిరువైపుల మొక్కలను నాటుతున్న గ్రామస్థులు



డబుల్‌బెడ్రూం నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

'డబుల్' నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే

చేగుంట: డబుల్‌బెడ్రూం ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన చేగుంటలోని మోడల్‌కాలనీ సమీపంలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్రూంలను స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. డబుల్‌బెడ్రూంల నిర్మాణాలు త్వరతగతిన పూర్తి చేసి దసరా నాటి కల్లా లబ్ధిదారులకు అందించాలని కాంట్రాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డికి సూచించారు. మెదక్ జిల్లాలో చేగుంట మండలంలోనే డబుల్ ఇళ్ల నిర్మాణాలు మొదటి ప్రారంభమయ్యాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎమ్మెల్యే రామలింగారెడ్డి వెంట పార్టీ మండలాధ్యక్షుడు వెంగల్‌రావు, ఇబ్రహీంపూర్ వైస్ చైర్మన్ అంజాగౌడ్, మాజీ ఎంపీపీ పాండు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జ్ఞానేశ్వర్‌గౌడ్ తదితరులున్నారు.

హాస్టల్ భవన నిర్మాణానికి రూ. కోటి 54 లక్షలు

చేగుంటలోని మోడల్ పాఠశాలలో హాస్టల్ భవన నిర్మాణానికి రూ.కోటి 54లక్షలు మంజూరైనట్లు దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి తెలిపారు. విద్య పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నందున హాస్టల్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ నిధులు మంజూరు చేశారని తెలిపారు.

పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణి

చేగుంట: స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. మండల కేంద్రమైన చేగుంటలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేకాధికారి, ఎంపీడీవో అనిల్‌కుమార్ ఒక్కో కార్మికుడికి రెండు జతల చొప్పున దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్‌కుమార్‌తో పాటు ఈవో భిక్షపతి, సిబ్బంది పాల్గొన్నారు.



దుస్తులను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో అనిల్‌కుమార్

ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తరగతుల బహిష్కరణ

వెల్దుర్తి: ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం నాన్చివేత ధోరణిని వీడనాడాలని, వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ జూలై 21 నుంచి ఆగస్టు 11వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ఆ సంఘం పిలుపుమేరకు శుక్రవారం విద్యాసంస్థలు మూసివేయించారు. వెల్దుర్తి, మాసాయిపేటతో పాటు పలు గ్రామాల్లో ఎంఎస్ఎఫ్ మండల నాయకులు పరమేశ్వర్, శ్రీనివాసు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను మూసివేయించారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఆక్టోబర్ 14లో చలో అమరావతి కురుక్షేత్రం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంఎస్ఎఫ్ నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తూప్రాన్‌లో

తూప్రాన్: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలంటూ శుక్రవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ పిలుపు మేరకు తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ కళాశాలలు, పాఠశాల బంద్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గజ్జెల రాములు, గజ్జెల భిక్షపతి, గజ్జెల రమేష్, కాలకంటి సత్యనారయణ, సర్గల యాదగిరి, ఎంఎస్ఎఫ్ నాయకులు గజ్జెల శ్యాంరావు, ప్రభు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు

తూప్రాన్: తూప్రాన్ పట్టణం, మనోహరాబాద్‌లో శుక్రవారం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, వినాయక చవితి, బక్రీద్ పండుగల నేపథ్యంలో పోలీసులు కవాతును నిర్వహించారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్ 9వ బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో తూప్రాన్ పోలీసుస్టేషన్ నుంచి హైవే మీదుగా తూప్రాన్-2 ఎస్ఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో కవాతు నిర్వహించారు. ఈ కవాతులో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు ఉదయ్ బీర్ సింగ్, సురేంద్రపాల్, మురళీధర్‌దాస్ పాల్గొన్నారు. కాగా మనోహరాబాద్‌లో ఎస్ఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులు కవాతు నిర్వహించారు.

చేగుంటలో

చేగుంట: శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, ప్రజలకు మేము ఉన్నామంటూ పోలీసులు కవాతు నిర్వహించారు. మండల కేంద్రమైన చేగుంటలో ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులు చేగుంటలోని ప్రధాన వీధుల నుంచి కవాతు నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రజలకు అండగా ఉంటామనే విషయం తెలియజేయడానికి ఈ కవాతు నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.



తూప్రాన్‌లో కవాతు నిర్వహిస్తున్న రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులు

నార్సింగిలో..

మండల కేంద్రమైన నార్సింగిలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం కవాతు నిర్వహించారు. ప్రధాన వీధుల్లో రామాయంపేట సీఐ వెంకట్‌రెడ్డి, నార్సింగి ఎస్ఐ రాజేశ్ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులు కవాతు నిర్వహించారు.

మోదీ పథకాలపై విస్తృత ప్రచారం

● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం శ్రీనివాస్‌గుప్తా

మనోహరాబాద్(తూప్రాన్): ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం శ్రీనివాస్‌గుప్తా పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో శుక్రవారం నిర్వహించిన బీజేపీ మండలస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నరేందర్‌చారి, జిల్లా నాయకుడు శ్రీరాంరెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు నత్తి మల్లేశ్‌ముదిరాజ్ తదితరులున్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గుప్తా

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

వెల్దుర్తి: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం విద్యార్థులకు, మహిళలకు వేర్వేరుగా పలు పోటీలను నిర్వహించారు. బహిరంగ మలమూత్ర విసర్జన రహిత, స్వచ్ఛతా వారోత్సవాల్లో భాగంగా 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలను ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతలైనవారికి ఈ నెల 15న బహుమతులను పంపిణీ చేస్తామని ఎంపీడీవో తెలిపారు. అలాగే పరిశుభ్రత, ఆరోగ్యంపై నిర్వహించిన కార్యక్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థులు, ఐకేపీ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో మొదటి, రెండవ బహుమతి గెలిచిన వారిని ఈ నెల 15న జిల్లా స్థాయిలో జరిగే ముగ్గుల పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని, తృతీయ స్థానంలో నిలిచిన వారికి ఈనెల 15న బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో కృష్ణన్, ఏపీవో శ్వేత, ఎంఈవో యాదగిరి పాల్గొన్నారు.

తూప్రాన్‌లో టీపీటీఎఫ్ ఆందోళన

తూప్రాన్: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని శుక్రవారం టీపీటీఎఫ్ ఆందోళన చేట్టింది. రాష్ట్ర కౌన్సిలర్ జే.రాంచంద్రం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదోళన నిర్వహించారు. ఆనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, నర్సింహారావు, మురళీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



చేనేతకు చేయూత

చేనేత కార్మికులు, ఉత్పత్తిదారులపై ఏ ప్రభుత్వం ఇప్పటి వరకు పన్ను వేయలేదు. అయినా ఈ రంగం అంతంత మాత్రంగానే నడుస్తోంది. కొద్ది రోజుల క్రితం వరకు చేసిన పనులకు గిట్టుబాటు లభించక, మార్కెట్‌లో ఈ రంగానికి ఆదరణ లేక చేనేత కళాకారులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇప్పుడిప్పుడే తెలంగాణ ప్రభుత్వం చేనేత అభివృద్ధికి పలు పథకాలను ప్రకటించడంతో ఉత్పత్తిదారుల్లో కొంత మేరకు ఆశలు రేకెత్తించాయి. ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్‌టీ ఈ రంగాన్ని తిరిగి వెనక్కి పంపేలా ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం కేవలం 5 శాతం జీఎస్టీ మాత్రమే చేనేత రంగంపై విధిస్తున్నట్లు పేర్కొంటున్నా వాస్తవానికి ఈ పన్ను 35 శాతం వరకు చెల్లించాల్సిన పరిస్థితులు ఉత్పత్తిదారులకు ఏర్పడుతున్నాయి. ముడిసరుకుపై 5 శాతం, జరీ పై 13 శాతం, డైస్, కెమికల్స్‌పై 12 శాతం, పనితనంపై 5 శాతం జీఎస్టీ కట్టాల్సి వస్తోందని కార్మికులు చెబుతున్నారు. దీంతో పాటు వెయ్యిలోపు చీరలపై 5 శాతం మాత్రమే జీఎస్టీ వసూలు చేస్తున్నా వెయ్యి దాటిన చీరలపై 13 శాతం వసూలు చేస్తున్నారని ఉత్పత్తిదారులు, కళాకారులు పేర్కొంటున్నారు. దీనిపై చాలా మందికి అవగాహన లేకపోవడంతో తెలియడం లేదని వివరిస్తున్నారు. చాలా మంది కళాకారులకు లభించే 5 శాతం ఆదాయం కూడా జీఎస్టీకే చెల్లిస్తే వారికి మిగిలేది ఏమి ఉండదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం, సహకార సంఘాలు, నిపుణులు కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళి జీఎస్టీ కౌన్సిల్‌లో చర్చించి చేనేత ఉత్పత్తులకు పూర్తిస్థాయిలో మినహాయింపు ఇవ్వాలని కళాకారులు కోరుతున్నారు. నెక్లెస్‌రోడ్ పీపుల్స్‌ప్లాజాలో జరుగుతున్న చేనేత, టెక్స్‌టైల్స్ ప్రదర్శనలో స్టాళ్ల నిర్వాహకులు, అధికారుల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.



పడిలేస్తున్న చేనేతపై జీఎస్టీ పోటు

ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనకు ఉంచిన డ్రెస్‌లు







చేనేత ప్రదర్శనలో సందర్శకులు



- పరిశ్రమ అభివృద్ధికి ఆటంకంగా మారిందంటున్న కార్మికులు
- కేంద్రం చేనేతకు మినహాయింపు ఇవ్వాలని వినతి

ఈ రంగాన్ని వ్యాపారంగా చూడకండి...

చేనేత రంగాన్ని ప్రభుత్వాలు వ్యాపారంగా చూడకూడదు. దీనిని ఓ కళలా భావించి ఆదరించి ప్రోత్సహించాలి. ఇప్పటి వరకు మేము ఎలాంటి పన్నులూ చెల్లించలేదు. చేనేత కార్మికులు పన్ను చెల్లిస్తే వారికి మిగిలేది ఏమీ ఉండదు. ఈ రంగాన్ని ప్రోత్సహించాలనే ఆలోచన ఉంటే వెంటనే జీఎస్టీ పన్ను నుంచి దీనికి మినహాయిస్తున్నట్లు ప్రకటించాలి. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాల్సిన అవసరం ఉంది.



- శ్రీనివాస్, సుప్రజా ఫ్యాబ్రిక్స్, యాదాద్రి (స్టాల్ హోల్డర్)

5 శాతం కాదు.. 35 శాతం పన్ను అమలవుతోంది..

కేంద్ర ప్రభుత్వం చేనేత ఉత్పత్తులపై కేవలం 5 శాతం మాత్రమే జీఎస్టీ విధిస్తున్నట్లు పేర్కొంటున్నా పరోక్షంగా 35 శాతం పన్ను వసూలు చేస్తోంది. దారంపై 5 శాతం, డైస్, రసాయనాలపై 12 శాతం, జరీపై 13 శాతం, పని మీద 5 శాతం జీఎస్టీని చెల్లించాల్సి వస్తోంది. ఇంతటి భారాన్ని మోసే శక్తి చేనేత ఉత్పత్తిదారులకు లేదు. ఈ రంగంలో చాలా మంది నిరక్షరాస్యులే ఉన్నారు. వారందరికీ జీఎస్టీ ఖాతాలను తెరిచి ప్రభుత్వానికి చూపే స్థాయి లేదు. వెంటనే ఈ పన్నును చేనేత రంగంపై ఎత్తివేయాలి.



- మునగాల పూర్ణప్రసాద్, జనతా వీవర్స్, మంగళగిరి, స్టాల్ హోల్డర్

ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న రంగాన్ని ఆదరించండి...

మొన్నటి వరకు ఆత్మహత్యల వరకూ వెళ్లిన చేనేత రంగ కార్మికులు ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నారు. కులవృత్తిని వదులుకొని ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డ ఎంతో మంది తిరిగి ఈ రంగంలోకి రావాలనుకుంటున్న తరుణంలో జీఎస్టీ పెద్దశాపంగా మారింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోకపోతే చేనేత రంగం తిరిగి సంక్షోభంలోకి పోతోంది.



- మమత, చందన ఇక్కత్, సరూర్‌నగర్ (స్టాల్ హోల్డర్)

పన్ను విషయమై మంత్రి కేటీఆర్ కేంద్రానికి నివేదించారు..

చేనేత ఉత్పత్తిదారులపై జీఎస్టీ భారం మోపవద్దని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి కేటీఆర్ కేంద్రమంత్రిని కలిసి విన్నవించారు. దీనిపై జీఎస్టీ కౌన్సిల్‌లో చర్చ జరగనుంది. ఈ రంగంలో ఉత్పత్తిదారులకు అన్నీ పోనూ మిగిలేదే 5 శాతం ఆదాయం ఉంటుంది. దానిని జీఎస్టీగా చెల్లిస్తే వారు తీవ్రంగా నష్టపోతారు. ధర్మవరం, పోచంపల్లి, గద్వాల, ఉప్పాడ, సిద్ధిపేట, గొల్లభామ, వెంకటగిరి, తదితర కంపెనీలకు నష్టాలు వస్తాయి. ఆ భారాన్ని వారు వినియోగదారులపై వేస్తే ఈ ఉత్పత్తుల ధరలు మరింత పెరుగుతాయి. ఈ విషయమై ఉత్పత్తిదారులకు ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుందనే నమ్మకం ఉంది.



- కె.విద్యాసాగర్, డెవలప్‌మెంట్ ఆఫీసర్, చేనేత, టెక్స్‌టైల్స్ శాఖ


నీటితో కళకళలాడుతున్న నల్లవాగు ప్రాజెక్టు



మట్టితో నిర్మించిన నల్లవాగు ప్రాజెక్టు ఎర్త్‌డ్యాం


నీటితో పరవళ్లు తొక్కుతున్న కుడి కాలువ

నల్లవాగు ప్రాజెక్టు..

జీవనగంగ

- నల్లవాగు ప్రాజెక్టుకు నేటితో యాభై ఏళ్లు
- చెక్కు చెదరని మట్టి నిర్మాణం
- 14 గ్రామాలకు వరదాయిని
- 1967లో ప్రాజెక్టును ప్రారంభించిన అప్పటి సీఎం కాసుబ్రహ్మానందరెడ్డి
- పాలమూరు వాసుల చెమట శక్తితో నిర్మించిన డ్యాం

కల్హేర్ : పద్నాలుగు గ్రామాల రైతుల ఆశాదీపమైన నల్లవాగు ప్రాజెక్టుకు నేటితో 50 సంవత్సరాలు. వృథాగా నల్లవాగు ద్వారా లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తున్న స్థలంలో అడ్డుకట్ట పడిన రోజు. ఉమ్మడి కల్హేర్ మండలంలోని సుల్తానాబాద్ (నల్లవాగు) గ్రామాల వద్ద నల్లవాగు వాగుపై నిర్మించిన నల్లవాగు ప్రాజెక్టును 1967 ఆగస్టు 12న అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. 1964లో ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 1967లో పనులు పూర్తయ్యాయి. 1969 సంవత్సరం వరకు పూర్తి స్థాయి ఆయకట్టుకు సాగునీరు సరఫరా అయింది. కుడి, ఎడమ, అత్యవసర కాలువల కింద మొత్తం 5118 ఎకరాల ఆయకట్టు ఉంది. అప్పటి వరకు సాగునీటి అవకాశాలు లేక కేవలం వర్షాధార పంటలకే పరిమితమైన 14 గ్రామాల రైతుల భూములు పంటలతో కళకళలాడాయి. కర్నాటకలోని గుడుపల్లి గుట్టల్లో ప్రారంభమైన నల్లవాగు కంగ్టి, కల్హేర్ మండలాల మీదుగా కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టు దిగువన మంజీరా నదిలో కలుస్తుంది. లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా పోతుండడంతో అప్పటి పాలకులు నల్లవాగు వాగుపై సుల్తానాబాద్ గ్రామం వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభానికి అప్పటి ఖేడ్ ఎమ్మెల్యే అప్పారావుషెట్కార్ కృషి చేయగా అనంతరం కాలువల నిర్మాణం, ఆయకట్టు నిర్ధారణ పనులకు మరో ఎమ్మెల్యే ఎం.వెంకట్‌రెడ్డి కృషి చేశారు.

కాంట్రాక్టర్, కూలీలు పాలమూరు వాసులే

ఈ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో 70 శాతానికి పైగా కూలీలు పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లా వాసులే కావడం విశేషం. ఆ రోజుల్లో వందలాది మంది కూలీలు ఇక్కడే నివాసం ఏర్పరుచుకుని నిర్మాణ పనుల్లో పాలు పంచుకున్నారు. పాలమూరు జిల్లాకే చెందిన హన్మంత్‌రెడ్డి అనే వ్యక్తి కాంట్రాక్టర్‌గా పనులు చేపట్టారు. ఈ పనులను తిరుపతిరెడ్డి మోతిమెన్ (అంటే అప్పుడు నీటి పారుదల శాఖలో ఈఈ స్థాయి అధికారి) గా వ్యవహరించగా, డీఈగా రాంక్రిష్ణారెడ్డి (మద్దతుదారు) పనులను పర్యవేక్షించారు. వీరి కింద ఏఈలు, వర్క్ ఇన్స్ స్పెక్టర్‌లు చాలా మంది వరకు పనులు చేపట్టారు.

నేటికీ చెక్కు చెదరని ఎర్త్ డ్యాం

కేవలం మట్టి (మొరం) తో నిర్మించిన ఎర్త్‌డ్యాం ఇది. 0.6 టీఎంసీ నీటి నిలువ కలిగి ఉండే ఈ ప్రాజెక్టును దశల వారీగా నిర్మించారు. స్లాబులుగా ఎర్ర మట్టి, నల్లమట్టి వేసుకుంటూ నిర్మాణం చేపట్టారు. ఇంతటి నీటి నిల్వ సామర్థ్యంతో మట్టి కట్ట కలిగి ఉన్న నల్లవాగు ప్రాజెక్టు లాంటివి చాలా అరుదుగా ఉంటాయి. ప్రాజెక్టు కట్ట పొడవు 1.60 కిలో మీటర్లు (65 ఛైనెజీల) ఉండగా ఈ కట్టకు అవసరమైన మట్టిని సమీపంలోని గట్టు నుంచి తవ్వి తీశారు. నల్ల మట్టిని కలుపుతూ ప్రాజెక్టు కట్టను నిర్మించడంతో ఎంత పెద్ద వరద తాకిడినైనా తట్టుకోగలుగుతుంది. 1984 సంవత్సరంలో కట్టపై నుంచి మోస్తరుగా నీరు పొంగినా ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదు.

ప్రాజెక్టు గణాంకాలు

ప్రాజెక్టు నీటి మట్టం సముద్ర మట్టానికి 1493 అడుగులు కాగా గరిష్ఠ నీటి మట్టం 1497.50 అడుగులు. కనిష్ఠ నీటి మట్టం (డెడ్ స్టోరేజ్) 1478 అడుగులు. అత్యవసర సిల్ట్ స్టోరేజ్ 1475 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు క్యాచ్‌మెంట్ ఏరియా 111 స్కేవర్ మైళ్లు ప్రాజెక్టు అడుగు భాగం నుంచి ఎత్తు 60 ఫీట్లు కలిగి ఉంది. ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం 652.94 ఎంసీఎఫ్‌టీలు (0.6 టీఎంసీ) కాగా కట్ట పొడవు 1.60 కిలో మీటర్లుగా ఉంది. ప్రాజెక్టు అలుగు పొడవు 1500 మీటర్లు. ప్రాజెక్టు కుడి కాలువ పొడవు 22.50 కిలో మీటర్లు కాగా దీని ద్వారా 114.50 క్యూసెక్కుల నీటి విడుదల సాగుతోంది. 4109 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తుంది. ఎడమ కాలువ 11.125 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తూ 0.905 క్యూసెక్కుల నీటితో 230 ఎకరాల తరి, 719 ఎకరాల ఆరుతడి పంటలకు సాగునీరందిస్తుంది. అత్యవసర కాలువ ద్వారా 60 ఎకరాలకు నీరందుతుంది.

ఆయకట్టు గ్రామాలు

నల్లవాగు ప్రాజెక్టు కుడి కాలువ కింద సుల్తానాబాద్, గోసాయిపల్లి, పోచాపూర్, బీబీపేట, ఫత్తేపూర్, మార్డి, ఖానాపూర్(కె), క్రిష్ణాపూర్, ఇందిరానగర్, కల్హేర్‌గ్రామాలకు చెందిన 4109 ఎకరాలు ఆయకట్టు ఉంది. ఎడమ కాలువ కింద బొక్కస్‌గామ్, అంతర్గాం, కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని మార్‌దండె, తిమ్మానగర్ గ్రామాల ఆయకట్టు ఉంది. అలాగే బొక్కస్‌గామ్, అంతర్గాం గ్రామాలకు చెందిన 230 ఎకరాలకు తరి పంటకు నీరివ్వాల్సి ఉంది. అలాగే కామారెడ్డి జిల్లా మార్‌దండా, తిమ్మానగర్ గ్రామాల్లోని 718 ఎకరాల ఆయకట్టుకు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు ఆదేశాల మేరకు సాగునీరు విడుదల చేస్తారు. ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలో మొత్తం 4844 మంది రైతులు ఉన్నారు.

మధ్యలో చేరిన 718 ఎకరాల ఆయకట్టు

కామారెడ్డి జిల్లాలోని మార్‌దండ, తిమ్మానగర్ గ్రామాలకు చెందిన 718 ఎకరాల ఆయకట్టును ఐడీక్రాప్స్ కింద 1984 సంవత్సరంలో చేర్చినట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. పాత నిజామబాద్ జిల్లాలోని ఈ రెండు గ్రామాల ఆయకట్టుకు 20 సంవత్సరాల పాటు మాత్రమే వేసవిలో పంటలకు సాగునీరు అందించాలనే నిబంధన మేరకు నల్లవాగు ప్రాజెక్టు ఎడమ కాలువ కింద చేర్చుతూ పోచారం ప్రాజెక్టు అతిథి గృహంలో పెద్దల సమక్షంలో ఒప్పందమైనా నేటికి సాగునీటి సరఫరా ఆ రెండు గ్రామాలకు కొనసాగుతూనే ఉంది.

నాలుగు గ్రామాలకు 20 సంవత్సరాలే ఆనందం

నల్లవాగు ప్రాజెక్టు ఆయకట్టు కింద 14 గ్రామాలు ఉన్నప్పటికీ ఇందులో కుడికాలువ కింద క్రిష్ణాపూర్, ఇందిరానగర్, మార్డి, కల్హేర్ గ్రామాల రైతులకు గతంలో 20 ఏళ్ల పాటు మాత్రమే ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు సరఫరా సాగింది. తర్వాత సాగునీరు అందలేదు. దీనికి కాలువ దుస్థితి, ప్రాజెక్టులో పేరుకు పోయిన పూడిక, నీటి పర్యవేక్షణ లోపమే కారణం. 2005లో ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలను రూ.14 కోట్లతో ఆధునికీకరించినా చివరి ఆయకట్టు భూములకు సాగునీరు సరఫరా చేసే సౌకర్యాన్ని నీటి పారుదల శాఖ విస్మరించింది.

ప్రాజెక్టు పనుల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది



నల్లవాగు ప్రాజెక్టు పనుల్లో నేను పని చేయడం ఆనందంగా ఉంది. ప్రాజెక్ట్ నేటితో 50 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరం. అప్పట్లో ఒక్క రోజు కూలి రూ.10 ప్రకారం మేస్త్రి పని చేశాను. నా కింద పని చేసే కూలీలకు అప్పట్లో 2 లేదా 3 పైసలు చెల్లించే వారు.

- ఉప్పరి లక్ష్మయ్య సాగర్, మంగల్‌పేట్

హోటల్‌తో ఉపాధి పొందాను



నల్లవాగు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో నేను సుల్తానాబాద్‌లో హోటల్ నిర్వహించి కూలీలకు టీ, ఇతర ఫలహారాలు అందించి ఉపాధి పొందాను. అప్పుడు నాకు 16 సంవత్సరాలు. మా తల్లిదండ్రులతో పాటు మరో తొమ్మిది మంది పని వారు హోటల్‌లో పని చేసేవారు. కూలీలతో పాటు ఉన్నతాధికారులు హోటల్‌లో టీ తాగి మెచ్చుకునే వారు.

- మల్లయ్య స్వామి, సుల్తానాబాద్

నల్లవాగు ద్వారా ఆనందంగా ఉన్నాం



నల్లవాగు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసుకున్న అనంతరం నుంచి మేము భూములకు కుడి, అత్యవసర కాలువల ద్వారా సాగునీరును ఉపయోగిస్తూ వరి పండించుకుంటున్నాం. మా పాలిట ప్రాజెక్టు వరదాయినిగా మారింది. రైతులమంతా ఎంతో ఆనందంగా ఉన్నాం.

- బొగుడాల సత్యం, రైతు సుల్తానాబాద్

చివరి ఆయకట్టుకు నీరందించాలి



నీటి పారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు ఆధుని కీకరించి చివరి ఆయకట్టుకు నీరు అందించాలి. పేరుకే నల్లవాగు ప్రాజెక్టు ఆయకట్టు భూములుగా చలామణి అవుతున్నా బోరు బావులు తవ్వి వ్యవసాయం చేస్తున్నాం. లక్షల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు అలుగుపై పొంగి ప్రవహిస్తున్నా ఆయకట్టు చివరి భూములకు మాత్రం చుక్కనీరు రావడం లేదు.

- బొగ్గుల సంగయ్య, రైతు, మారి

ఆయకట్టు రైతులకు శుభాకాంక్షలు

నల్లవాగు ప్రాజెక్టు నిర్మించి నేటికి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆయకట్టు రైతులకు శుభాకాంక్షలు. నేను ప్రాజెక్ట్‌కు గతంలో ఏఈగా పని చేశాను. తర్వాత పదోన్నతులు పొందాను. కుడి, ఎడమ అత్యవసర కాలువల ద్వారా నల్లవాగు ప్రాజెక్టు నీటితో వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రాజెక్టు ఎంతోగాను ఉపయోగపడుతుంది. అయితే చివరి ఆయకట్టుకు సక్రమంగా నీరందడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వారి అవస్థలు త్వరలోనే ఈ ప్రభుత్వహయాంలోనే తొలిగి పోతాయని ఆశిస్తున్నా.

- రాములు, ఈఈ, నీటి పారుదల శాఖ సంగారెడ్డి జిల్లా


1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి





Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

ఎ) 65 బి) 92 సి) 48 డి) 64
11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J
17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W
18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S
19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30
A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?
26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35
1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి
31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38
కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి
37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఏబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఏబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
వయసు: 55 ఏళ్ల మించరాదు
అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్‌ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్ల మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001
వెబ్‌సైట్: www.tscab.org

స్కాలర్‌షిప్

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.
రిజిస్ట్రేషన్ లింక్: http://www.time4education.com/local/articlecms/page.php?id=1030
వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

మానవ శరీరం


1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్థిష్కం బి) అనుమస్థిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్థిష్కం డి) మస్థిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్థిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్థిష్కం
బి) అనుమస్థిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ఫ్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పది హేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్క్'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉప జాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.



రక్షించుకుందాం !



- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!


సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!

ఆ రం గు వే ద్దాం




ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▶ ....
2. రుపుమ ▶ ....
3. పిపులు ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▶ ....
2. RHUS ▶ ....
3. SLEA ▶ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC CINEMAS ప్రతిమా - కరీంనగర్ 1.50,4.40

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్కోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SUPERHIT.. నేడే చూడండి



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,6.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50
సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15
గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00
షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30
కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30
స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00
PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10
PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00
PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25
PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40
INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20
INOX M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20
BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40
Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30
Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10
ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20
ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15
ASIAN RADHIKA MOVIEPLEX 10.30,4.20,7.20,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40
Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15
ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25
GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20
SVC కరీంనగర్ - 11.15,7.40,10.25
S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

BLOCKBUSTER నేడే చూడండి



PRASADS 10.15,1.15,4.15,7.15,10.15

PVR CINEMAS INORBIT MALL 10.05,12.50,4.00,7.10,10.20

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 1.20,1.05,7.45

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.00,4.10,7.20,10.30

PVR CINEMAS FROUM MALL 10.00,11.15,1.10,4.20,7.30,10.40

INOX GVK One Mall 10.10,1.10,4.10,7.10,10.15

INOX M.P. Mall KACHIGUDA ఎ/సి - 10.10,4.05,10.00

BIG Cinemas AMEERPET 10.50,1.30,7.50,10.50

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.10,4.20,7.20

Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి 11.00,1.30,7.55

Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి 11.00,1.15,7.35

Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,4.30,7.35,10.40

ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.30,1.20,4.30,7.30

ASIAN CINEMAS ATTAPUR 10.45,1.40,4.25,7.25,10.40

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.50,1.35,7.30,10.40

ASIAN CINE SQUARE UPPAL 10.25,1.35,4.25,7.25,7.35,10.20

Cine Planet 10.30,1.20,4.15,7.30,10.20

MIRAJ CINEMAS - దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.30,7.40,10.40

T² ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.15,9.15

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,1.30,4.30,7.00,10.00

ASIAN CINEMAS 10.40,1.30,7.20,10.35

GEETHA ASIAN 10.30,1.40,4.30,7.30

SVC CINEMAS - కరీంనగర్ 11.00,7.45,10.40

S2 CINEMAS WARANGAL - వరంగల్ 9.30,10.25,1.25,4.30,7.35,10.40

సంధ్య 35 ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC CINEMAS **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM,2.00PM

SVC CINEMAS **సంగీత** - రామచంద్రాపురం 11.30,2.30,6.30,9.30

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

పద్మావతి కాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.15,6.30,9.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

లక్ష్మీకళ - మూసాపేట 11.30,6.20,9.30

సినీటౌన్ - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15

షా ఎ/సి - చింతల్ 11.30,2.15,6.30,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

లక్ష్మీకళ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

రామకృష్ణ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సాయిరాజా - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00

మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - ఆలియాబాద్ 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

• తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి



జగదేవ్‌పూర్‌లో విలేకరులతో మాట్లాడుతున్న 'వంటేరు '

జగదేవ్‌పూర్: రాష్ట్రంలో ప్రాజెక్టల నిర్మాణంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రాజెక్టల నిర్మాణంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకనే ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని ఆరోపణలు చేస్తున్నారని, రూ.26వేల కోట్లతో ప్రాజెక్టలన్నీ పూర్తి కావాల్సి ఉండగా దానిని లక్షా 80వేల కోట్లకు పెంచారని విమర్శించారు. ప్రాజెక్టల నిర్మాణం కోసం భూసేకరణ చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, రైతులను మెప్పించి భూసేకరణ చేయాలని సూచించారు. మల్లన్నసాగర్ ప్రాజెక్ట్‌లో రైతులకు ఎకరాకు రూ. 6లక్షలు చెల్లించారని, ఈ ధరలకు రైతులకు ఎక్కడా భూములు దొరకడం లేదన్నారు. మల్లన్నసాగర్ రైతులకు కూడా ఎకరాకు 12లక్షలు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొండపోచమ్మ ప్రాజెక్ట్‌లో కూడా లొసుగులు ఉన్నాయని, నోటీసులు ఇవ్వకుండా ఎలా ప్రాజెక్ట్‌ను నిర్మిస్తారని ఆయన ప్రశ్నించారు. దీనిపై హైకోర్ట్ కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని గుర్తు చేశారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మాఫియాల రాజ్యం నడుస్తుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టీఎన్‌ఎస్‌ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భూమయ్యయాదవ్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, నాయకులు బుద్ద మహేందర్, శేఖర్‌గుప్త, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్త, హరి ఉన్నారు.

సుందరీకరణ మళ్లీ షురూ..



చెరువు సమీపంలోని పచ్చని పొలాలు



నర్సాపూర్ చెరువు వద్ద అలుగు పనులు నిర్వహిస్తున్న దృశ్యం



కట్టపై నిర్మించిన ఫుట్‌పాత్

• పునప్రారంభమైన నర్సాపూర్ చెరువు సుందరీకరణ పనులు • మంత్రి హరీశ్‌రావు చొరవతో రూ. 85లక్షలు మంజూరు

నర్సాపూర్: చుట్టూ ఎత్తైన పచ్చని చెట్లతో గుట్టలు, అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న నర్సాపూర్ రాయరావు చెరువు సహజ సిద్ధంగానే ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇప్పుడు ఈ చెరువు పర్యాటక కేంద్రంగా మారనుంది. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే సునీతారెడ్డి చెరువు అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నిధుల నుంచి రూ. 3కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో చెరువు కట్ట వెడల్పు పెంచడంతో పాటు పలు ఇతర పనులు పూర్తిచేశారు. కాగా రెండు సంవత్సరాల క్రితం నర్సాపూర్‌కు వచ్చిన ప్రస్తుత నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు చెరువును సందర్శించి, అప్పటికప్పుడు రూ. 85లక్షలు సుందరీకరణ పనుల కోసం మంజూరు చేశారు. దీంతో పనులు ప్రారంభించినా, వివిధ కారణాలతో నిలిపివేశారు. తిరిగి పది రోజులుగా నర్సాపూర్ రాయరావు చెరువు పనులను చేపట్టారు. ఇప్పటికే చెరువు కట్టపై ప్రత్యేకంగా ఫుట్‌ఫాత్ నిర్మించగా, ప్రస్తుతం అలుగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ మధ్యనే రాష్ట్ర అటవీ శాఖ మంత్రి జోగు రామన్న నర్సాపూర్ వచ్చిన సందర్భంగా చెరువుకట్టపై ప్రత్యేకంగా చెట్లు కూడా నాటారు. కాగా ఈ చెరువు ఆహ్లాదకరంగా ఉండడంతో పాటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉండడంతో ఇప్పటికే ఈ చెరువును చూడటానికి వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు వస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ చెరువు పనులను బ్రిటీష్ పార్లమెంటరీ బృందంతో పాటు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, శిక్షణ పొందుతున్న ఐఏఎస్‌లు, ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేలు పరిశీలించారు. ప్రస్తుతం చేపడుతున్న పనులు పూర్తయితే చెరువు సుందరంగా కనిపించడంతో పాటు మరింత శోభనివ్వనుంది.

'నెలాఖారుకు పూర్తి చేస్తాం'

నర్సాపూర్ రాయరావు చెరువు సుందరీకరణ పనులను నెలఖారులోపు పూర్తి చేస్తామని నర్సాపూర్ నీటి పారుదల శాఖ సబ్ డివిజన్ అధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఫుట్‌పాత్ పనులు పూర్తి కాగా, అలుగు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

కస్తూర్బాలో వానరులదే రాజ్యం!

• తరగతి, వంట గదుల్లో విహరిస్తున్న మర్కటాలు • మూన్నాళ్లకే మూలన పడ్డ సోలార్ దీపాలు





అల్లాదుర్గం: వానరుల వీర విహారం వసతి గృహాల విద్యార్థులకు తలనొప్పిగా మారింది. అటవీ ప్రాంతాల్లో పండ్ల తోటల్లో ఉండే ఈ మర్కటాలు ఏకంగా వసతి గృహాల్లోనే మకాం పెట్టేసి విద్యార్థులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. అల్లాదుర్గం లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నిత్యం పదుల సంఖ్యలో వానరులు స్వైర విహారం చేస్తుండడంతో సిబ్బంది వీటిని తరిమివేయడంలో తలమునకలవుతున్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న సమయంలో ఏకంగా తరగతి గదిలోకి ప్రవేశిస్తుండడమే కాకుండా విద్యార్థులపై దాడికి యత్నిస్తుండడంతో భయాందోళనకు గురవుతున్నట్లు సిబ్బంది తెలిపారు. విద్యార్థుల దుస్తులను ఎత్తుకెళ్లడం, వంట గదిలోకి వెళ్తూ గందరగోళాన్ని సృష్టిస్తుండడంతో ఉపాధ్యాయులకు, సిబ్బందికి వాటిని అదుపు చేయడానికే సమయం సరిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే పాఠశాలలో ఇటీవల ఏర్పాటు చేసిన సోలార్ వీధి దీపాలను సైతం ధ్వంసం చేశాయి. వానరుల పోరు స్థానిక బాలికల వసతి గృహంలోనూ ఇదే తంతుగా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు వాపోతున్నారు. ఈ వానరులను ఇక్కడి నుంచి తరిమేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



స్వైర విహారం చేస్తున్న కోతులు, ధ్వంసమైన ఇటీవల ఏర్పాటు చేసిన సోలార్ దీపాలు

వేంకటేశ్వర ఆలయంలో
దీపాల అలంకరణ



తేర్పోల్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన వెయ్యి దీపాల అలంకరణలో పాల్గొన్న మహిళలు

కొండాపూర్: మండల పరిధిలో తేర్పోల్ గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి వెయ్యి దీపాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని భక్తులు వెయ్యి దీపాలతో అలంకరించి స్వామివారిని దీపాల మధ్యలో కొలువుదీర్చారు. అనంతరం లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. గ్రామంలో గోవిందనామ స్మరణ మార్మోగింది.